విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ


PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక




హైదరాబాద్ | సంచిక : 59 | సంపుటి : 2 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | సెప్టెంబర్ 2025 | పేజీలు : 08 | వెల : రూ 10/-

# నేడే స్థానిక షెడ్యూల్?





## -స్థానిక సంస్థల ఎన్నికలకు రంగం సిద్ధం!

## -అన్ని ఏర్పాట్లుచేసిన రాష్ట్ర ఎన్నికల సంఘం

హైదరాబాద్, సెప్టెంబరు 28 -,ప్రజా స్వేచ్ఛ

తెలంగాణలో స్థానిక సంస్థల సమరానికి రంగం సిద్ధమైంది. ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం కోరిన నేపథ్యంలో సోమవారం షెడ్యూల్ విడుదల చేసేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) అన్ని ఏర్పాట్లు చేసుకుంది. ఇందుకనుగుణంగానే ఎన్నికల కమిషనర్ ఆయా శాఖల ఉన్నతాధికారులతో సమావేశమై ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అంశాలపై సమీక్ష నిర్వహించారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో సిద్ధం చేసిన స్థానిక సంస్థల రిజర్వేషన్ల నివేదికలను ఆ శాఖ ఇప్పటికే ఎస్ఈసీకి అందజేసింది. అదే సమయంలో ఈ నెల 30లోపు ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయాలని ఎస్ఈసీని తెలంగాణ ప్రభుత్వం కోరింది. అయితే 30న సద్దుల బతుకమ్మ సందర్భంగా సెలవు ఉండటంతో.. ఎన్నికల షెడ్యూల్‌ను సోమవారం విడుదల చేయాలని ఎస్ఈసీ నిర్ణయించినట్లు సమాచారం. ఎన్నికల నిర్వహణకుగాను ఇప్పటికే ఎక్సైజ్, పోలీస్, పంచాయతీరాజ్ శాఖల ద్వారా ఎస్ఈసీ నివేదికలు తీసుకున్నట్లు తెలుస్తోంది. మొదట ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఆ తర్వాత సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు నిర్వహించనున్నట్లు సమాచారం. ఇందుకు అనుగుణంగానే షెడ్యూల్‌ను ప్రకటించనున్నట్లు తెలుస్తోంది. ఎన్నికల ప్రక్రియను వేగంగా ముగించాలని ప్రభుత్వం భావిస్తున్న నేపథ్యంలో.. ఎస్ఈసీ కూడా ఇందుకనుగుణంగానే చర్యలు తీసుకుంటున్నట్లు సమాచారం. ఈ మేరకు గతంలో మాదిరిగా మూడు దశల్లో లేదంటే రెండు దశల్లో ఎన్నికలు ముగిసేలా షెడ్యూల్ సిద్ధంచేయనున్నట్లు తెలుస్తోంది. అన్ని స్థాయిల్లో ఎన్నికలకు సంసిద్ధత ఉన్న కారణంగా.. రెండు, మూడు వారాల్లో ఎన్నికల ప్రక్రియ ముగిసే అవకాశం ఉందంటున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఓటరు జాబితాను సిద్ధం చేయడమే కాకుండా.. ఎన్నికల విధుల కోసం సిబ్బంది నియామకం, శిక్షణ వంటివి ఇప్పటికే పూర్తిచేశారు. అంతేకుండా పోలింగ్ స్టేషన్ల సంఖ్యకు అనుగుణంగా బ్యాలెట్ బాక్సులను, ఎన్నికల సామగ్రిని కూడా ఇప్పటికే సిద్ధం చేశారు. దీనిని దృష్టిలో ఉంచుకొని సోమవారం జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికల షెడ్యూల్ విడుదల చేస్తే.. రెండు, మూడు వారాల్లో ఎన్నికల ప్రక్రియను పూర్తిచేసే అవకాశం ఉంటుందని.. ఎస్ఈసీ విభాగాలు తెలిపాయి. ఎక్కువ మంది ఓటింగ్‌లో పాల్గొనేలా ఎన్నికల తేదీలను ఖరారు చేయాలని ఎస్ఈసీ నిర్ణయించినట్లు తెలుస్తోంది.



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసవత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక




హైదరాబాద్ | సంచిక : 59 | సంపుటి : 2 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | సెప్టెంబర్ 2025 | పేజీలు : 08 | వెల : రూ 10/-




# ఆసియాపై భారత్ తిలకం

## ఛేదనలో తిలక్ వర్మ వీరోచిత ఇన్నింగ్స్

- పాకిస్తాన్ 146/10,భారత్ 150/5
- ఫైనల్లో పాకిస్తాన్‌పై ఘన విజయం
- రికార్డు 9వ ఆసియా టైటిల్ వశం

హైదరాబాద్ - సెప్టెంబరు 28 - నేటి భారత్

అభిషేక్ శర్మ (5) ఆరంభంలోనే అవుటయ్యాడు. శుభ్‌మన్ గిల్ (12) మళ్లీ నిరాశపరిచాడు. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (1) చేతులెత్తేశాడు. ఛేదనలో 20/3తో పీకల్లోతు ఒత్తిడిలో భారత్. గెలుపు గమనాన్ని నిర్దేశించే పవర్‌ప్లేలో పాకిస్తాన్ పైచేయి. టైటిల్ చేజారిందా? అనే ఆందోళన మొదలైన క్షణాలు..

కఠిన పరిస్థితుల్లో క్రీజులోకి వచ్చిన తెలుగు తేజం తిలక్ వర్మ (69 నాటౌట్) వీరోచిత ఇన్నింగ్స్‌తో చెలరేగాడు. సంజు శాంసన్ (24), శివం దూబె (33) జతగా విలువైన భాగస్వామ్యాలు నిర్మించిన తిలక్..భారత్‌ను గెలుపు బాటలో నడిపించాడు. తిలక్ వర్మ క్లాస్, మాస్ మేళవింపుతో కూడిన ఇన్నింగ్స్‌కు నెమ్మదిగా ఒత్తిడిలో చిత్తయిన పాకిస్తాన్ ఆసియా కప్‌లో ముచ్చటగా మూడోసారి భారత్ చేతిలో భంగపాటుకు గురైంది. తిలక్ దిద్దిన విజయంతో భారత్ రికార్డు తొమ్మిదోసారి ఆసియా కప్ విజేతగా అవతరించింది.

3 లో



# దేశానికే ఆదర్శంగా ‘కొండారెడ్డిపల్లి’

- ప్రతి ఇంటికీ ఉచిత సోలార్ ప్లాంట్
- రూ.134 కోట్ల అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు
- పాల్గొన్న మంత్రులు దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు, వాకాటి శ్రీహరి



మహబూబ్‌నగర్–

సీఎం రేవంత్‌రెడ్డి స్వగ్రామమైన కొండారెడ్డి పల్లిలో ప్రతి ఇంటికీ, ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలకూ అన్నింటికీ ఉచితంగా సోలార్ ప్లాంట్లను ప్రభుత్వం ఏర్పాటు చేయడంతో గ్రామం విద్యుత్ స్వావలంభన సాధించి దేశంలోనే ఆదర్శ గ్రామంగా రూపుదిద్దుకుందని మంత్రులు దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు, వాకాటి శ్రీహరి తెలిపారు. మరికొన్ని అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభంతో ఈ గ్రామం అభివృద్ధి దిశగా మరింత ముందడుగు వేస్తుందన్నారు. -మిగతా 3 లో



# ముగ్గురు మావోయిస్టుల ఎన్‌కౌంటర్..

- ఛత్తీస్‌గఢ్ అడవుల్లో ఎదురుకాల్పులు

కొత్తగూడెం ప్రగతి మైదాన్,

ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి తుపాకులు గర్జించాయి. మావోయిస్టులు, భద్రతా బలగాల మధ్య ఆదివారం జరిగిన భీకరపోరులో ఓ మహిళ సహా ముగ్గురు మావోయిస్టులు నేలకొరిగారు. కాంకేర్ జిల్లా ఎస్పీ ఇంద్ర కల్యాణ్ కథనం ప్రకారం.. కాంకేర్ - గరియాబంద్ జిల్లాల సరిహద్దుల్లోని చింద్‌ఖడక్ గ్రామ సమీప అడవుల్లో మావోయిస్టులు ఉన్నారన్న సమాచారం మేరకు జిల్లా రిజర్వు గార్డ్ (డీఆర్‌జీ), బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్, రాష్ట్ర పోలీసు బలగాలు సంయుక్తంగా సెర్చింగ్ ఆపరేషన్ నిర్వహించాయి. ఈ క్రమంలో వారికి మావోయిస్టులు తారసపడి కాల్పులు జరిపారు.వెంటనే అప్రమత్తమైన జవాన్లు.. ఎదురుకాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు చనిపోయారు. ఘటనా స్థలం నుంచి మావోయిస్టుల మృతదేహాలతోపాటు ఒక ఎస్ఎల్ఆర్ రైఫిల్, ఒక 303 రైఫిల్, ఒక 12 బోర్ గన్, ఇతర వస్తు సామగ్రిని జవాన్లు స్వాధీనపరుచుకున్నారు. మృతుల్లో ఒక మహిళా మావోయిస్టు సైతం ఉంది. మృతులను గుర్తించినట్లు ఎస్పీ ఇంద్రకల్యాణ్ తెలిపారు. వారిలో సీతనాడి, రవాస్ ఏరియా కమిటీ కార్యదర్శి సర్వణ్ మడకం అలియాస్ విశ్వనాథ్, నగారి ఏరియా కమిటీ సభ్యుడు రాజేశ్ అలియాస్ రాఖేశ్ హేమ్లా, మేయిన్‌పూర్-నూవాపాడా ప్రొటెక్షన్ టీమ్ సభ్యురాలు బసంతి కుంజమ్ అలియాస్ హిద్మేగా గుర్తించినట్లు ఆయన వెల్లడించారు.

# భూములు గుంజుకోం.. రైతులను మెప్పిస్తాం

## అవకాశం ఇస్తే ఫ్యూచర్ సిటీని న్యూయార్క్‌కు దీటుగా తీర్చిదిద్దుతా

- భాగ్యనగరం నుంచి బందర్‌పోర్ట్‌కు గ్రీన్‌ఫీల్డ్ రహదారి
- చెన్నై, బెంగళూరు నగరాలకు బుల్లెట్ రైళ్లు
- సింగరేణి కార్పొరేషన్ భవనాలకు పదెకరాలు కేటాయింపు
- 2026 డిసెంబర్‌లోగా పూర్తి చేయాలి
- భారత్ ఫ్యూచర్ సిటీ మీర్‌ఖాన్‌పేటలో ఎఫ్‌సీడీఏ భవనాలు, గ్రీన్‌ఫిల్డ్ రోడ్డు
- శంకుస్థాపనలో సీఎం రేవంత్‌రెడ్డి

ఇక ఫ్యూచర్‌సిటీ నుంచే పాలన



రంగారెడ్డి

”రైతుల నుంచి అప్పనంగా భూములు లాక్కోం.. రైతులను ఒప్పించి, మెప్పించి ముందుకు వెళ్తాం. మీ తాతల ఆస్తులు గుంజుకునే ఆలోచన నాకు లేదు. భూమి విలువ ఏంటో, రైతు బాధలు ఏంటో అర్థం చేసుకునే వాడిని నేను. బాధితులకు పూర్తిగా న్యాయం చేసిన తర్వాతే భూములు తీసుకుం టాం’ అని సీఎం రేవంత్‌రెడ్డి రైతులకు హామీ ఇచ్చారు. డిసెంబర్‌లో యంగ్ ఇండియా స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ప్రారంభించుకోబో తున్నామని, ఫ్యూచర్‌సిటీ అభివృద్ధి పనులను ఇక్కడి నుంచే సమీక్షించబోతున్నామని తెలిపారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్‌ఖాన్‌పేట -మిగతా 3 లో

# గ్రూప్-2 ఫలితాలు విడుదల

- ఎంపికైన వారి జాబితా వైబ్‌సైట్‌లో ఉంచిన టీజీపీఎస్సీ
- కోర్టు కేసు కారణంగా ఒక్క పోస్టు పెండింగ్




హైదరాబాద్ -

గ్రూప్ 2 ఫలితాలను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) చైర్మెన్ బుర్రా వెంకటేశం ఆదివారం విడుదల చేశారు. మొత్తం 783 పోస్టులకుగానూ ఎంపికైన 782 మంది జాబితాను వెల్లడించింది. ఒక్క పోస్టును కోర్టు కేసు కారణంగా పెండింగ్‌లో పెట్టారు. మొత్తం 18 క్యాటగిరీలకు సంబంధించి ఎంపికైన వారి జాబితాను టీజీపీఎస్సీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్టు పేర్కొన్నారు. 2022లో గ్రూప్-2 నోటిఫికేషన్ విడుదల చేసిన టీజీపీఎస్సీ 2024 డిసెంబరులో రాత పరీక్ష నిర్వహించింది. -మిగతా 3 లో

# యూఎస్ గోల్డ్‌కార్డ్‌పై.. భారతీయుల ఆసక్తి




- 30-40% మేర పెరిగిన విచారణలు
- వీరిలో అత్యధికులు సంపన్నులే
- హెచ్-1బీ ఆంక్షల నేపథ్యంలోనే

న్యూఢిల్లీ–

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కొత్తగా ప్రకటించిన గోల్డ్ కార్డ్ పట్ల భారతీయులు ఆసక్తి చూపుతున్నారు. ప్రజాదరణ పొందిన నాన్ ఇమిగ్రెంట్ హెచ్-1బీ వీసా దరఖాస్తు రుసుమును 1 లక్ష డాలర్లకు పెంచిన నేపథ్యంలో ప్రత్యామ్నాయం కోసం భారతీయ ప్రతిభావంతులు చూస్తున్నారు. అమెరికా రెసిడెన్సీ పొందడానికి సత్వర మార్గమనే హామీని గోల్డ్ కార్డ్ ఇస్తుండటంతో భారతీయుల నుంచి విచారణలు 30-40 శాతం మేరకు పెరిగాయి. వీరిలో సంపన్నులు ఎక్కువగా ఉన్నారు. గోల్డ్ కార్డ్ జారీ కోసం ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై ట్రంప్ ఈ నెల 19న సంతకం చేశారు. 1 మిలియన్ డాలర్లు చెల్లించి ఈ కార్డును కొనుక్కోవచ్చు. సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, మ్యాథమెటిక్స్ నేపథ్యం గల మిడ్ కెరీర్ టెక్ ప్రొఫెషనల్స్ గోల్డ్ కార్డ్ పట్ల ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారు.వ్యక్తిగతంగా 1 మిలియన్ డాలర్లు లేదా కార్పొరేట్ స్పాన్సర్‌షిప్ ద్వారా 2 మిలియన్ డాలర్లు అమెరికా ఖజానాకు ‘బహుమతి’ -మిగతా 3 లో



# వారంపాటు వర్షాలు..

- పలు జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ
- శుక్ర, శనివారాల్లో భారీ వానలు

హైదరాబాద్,–

భారీ వర్షాలు రాష్ట్రాన్ని ఇప్పట్లో వీడే అవకాశాలు కనిపించడంలేదు. నైరుతి రుతుపవనాలు తెలంగాణపై చురుకుగానే కొనసాగుతున్నాయి. వాతావరణంలో పెరిగిన తేమ, అధిక ఉష్ణోగ్రతలలో సాయంత్రం సమయంలో క్యుములోనింబస్ మేఘాలు దట్టంగా ఏర్పడుతుండటంతో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఉత్తర అండమాన్ ప్రాంతంలో 30న ఉపరితల ఆవర్తనం, బంగాళాఖాతంలో అక్టోబర్ 1న అల్పపీడనం ఏర్పడే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం -మిగతా 3 లో

# రేవంత్‌రెడ్డి నల్లమల్ల పులి కాదు..పిల్లి

## ఆల్మట్టి ఎత్తు పెంచుతుంటే సీఎం ఇంట్లో దాక్కున్నారా?

- పదవి కాపాడుకోవడానికే కర్నాటక కాంగ్రెస్ కుట్రలపై మౌనం
- కాంగ్రెస్, బీజేపీది తెలంగాణలో జాయింట్ వెంచర్ ప్రభుత్వం
- స్థానిక ఎన్నికల్లో ఆ రెండు పార్టీలను బొందపెట్టాలి
- అచ్చంపేట ‘జన గర్జన’ సభలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్

మహబూబ్‌నగర్

ఆల్మట్టి డ్యామ్ ఎత్తు పెంచి పాలమూరును ఎడారిగా మార్చే కర్నాటక కాంగ్రెస్ కుట్రలను అడ్డుకోకుండా నల్లమల్ల పులి అని చెప్పుకొనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. పిల్లిలాగా ఇంట్లో కూర్చున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు అన్నారు. రూ.70వేల కోట్లతో ఆల్మట్టి డ్యామ్ ఎత్తును మరో ఐదు మీటర్లు పెంచే కర్నాటక కుట్ర ఫలిస్తే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌కు చుక్క కృష్ణా నీరు కూడా రాదని ఆందోళన వ్యక్తం చేశారు. ఆల్మట్టి నిర్మాణాన్నే ఉమ్మడి రాష్ట్ర -మిగతా 3 లో




# 30న సద్దుల బతుకమ్మ

- తెలంగాణ సర్కార్ సర్క్యూలర్ జారీ

హైదరాబాద్ -

రాష్ట్రంలో బతుకమ్మ పండుగ నిర్వహణపై ప్రభుత్వం క్లారిటీ ఇచ్చింది. ఎంగిలి పూల బతుకమ్మ నుంచి లెక్క ప్రకారం తొమ్మిదో రోజు అనగా ఈ నెల 29 సోమవారం రోజున సద్దుల బతుకమ్మను నిర్వహించాలని కొందరు అర్చకులు చెబుతున్నారు. మరోవైపు 30న



నిర్వహించాలని మరికొందరు సూచిస్తున్నారు. ఈ విషయంపై కొద్ది రోజులుగా ఆర్చకుల్లో నెలకొన్న ఈ సందిగ్దా న్ని -మిగతా 3 లో

# ఆస్టరాయిడ్‌పై అణు బాంబుతో దాడి!

- చంద్రుడిపైకి వేగంగా దూసుకొస్తున్న ఓ ఆస్టరాయిడ్
- చంద్రుడిని 2032లో ఢీకొట్టబోతున్నదని సైంటిస్టులు అంచన

3 లో



# లడఖ్ ప్రజలు, సంస్కృతిపై బిజెపి, ఆర్ఎస్ఎస్ దాడి



**న్యూఢిల్లీ – ప్రజా స్వేచ్ఛ**

లడఖ్ ప్రజలు, వారి సంస్కృతి, సాంప్రదాయాలపై బిజెపి, ఆర్ఎస్ఎస్ దాడి చేస్తున్నాయని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆదివారం పేర్కొన్నారు. లడఖ్‌ను ఆరవ షెడ్యూల్ కింద చేర్చాలని డిమాండ్ చేశారు. ”లడఖ్ ప్రజలు తమ గొంతుకను వినిపించాలని భావించారు. బదులుగా బిజెపి నలుగురు యువకులను చంపి, సోనమ్ వాంగ్‌చుక్‌ను జైలులో పెట్టింది. హత్యను ఆపండి. హింసను ఆపండి. బెదిరింపులను ఆపండి” అని ఎక్స్‌లో పేర్కొన్నారు. లడఖ్‌కు ఒక గొంతుక ఇవ్వాలని, ఆరవ షెడ్యూల్‌లో చేర్చాలని డిమాండ్ చేశారు.

**లెహ్‌లో కొనసాగుతున్న కర్ఫ్యూ**

లెహ్‌లో వరుసగా ఐదవరోజు కర్ఫ్యూ కొనసాగుతోంది. ఆంక్షల సడలింపుపై నిర్ణయం తీసుకునేందుకు గవర్నర్ కవిందర్ గుప్తా భద్రతా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించినట్లు సంబంధిత వర్గాలు ఆదివారం ప్రకటించాయి. పగటిపూట ఆంక్షలను సడలించే అవకాశం ఉందని ఆ వర్గాలు తెలిపాయి. శనివారం లె%ఎ% పట్టణంలో మొదటిసారి దశలవారీగా నాలుగు గంటలపాటు ఆంక్షలను సడలించారు. పట్టణంలో మొబైల్ ఇంటర్నెట్ సేవలు నిలిపివేసినట్లు అధికారులు తెలిపారు. కర్ఫ్యూ విధించిన ప్రాంతాల్లో పోలీసులు, సిఆర్‌పిఎఫ్, ఐటిబిపి సిబ్బందిని మోహరించినట్లు సమాచారం.

# 40కి చేరిన మృతుల సంఖ్య



**చెన్నై – ప్రజా స్వేచ్ఛ**

తమిళనాడులోని కరూర్ తొక్కిసలాట ఘటనలో మృతుల సంఖ్య 40కి చేరింది. ప్రముఖ నటుడు, తమిళగ వెట్రి కళగం (టివికె) అధ్యక్షుడు విజయ్ ర్యాలీలో శనివారం తొక్కిసలాట జరిగిన సంగతి తెలిసిందే. తొక్కిసలాటలో 33 మంది మరణించారు. మృతుల్లో ఆరుగురు చిన్నారులు, 16మంది మహిళలు, 11మంది పురుషులు ఉన్నారు.

**టివికెపై కేసు విచారణను రద్దు చేసిన మద్రాస్ హైకోర్టు**

మద్రాస్ హైకోర్టు ఆదివారం సాయంత్రం 4.30గంటలకు టివికె అధ్యక్షుడు విజయ్‌పై దాఖలైన కేసు విచారణను రద్దు చేసింది. పత్రాలను చదివిన అనంతరం.. ఇది కొత్త కేసు కాదని, ఇప్పటికే కోర్టు ఎదుట పెండింగ్‌లో ఉన్న కేసులో ఇంప్లీడింగ్ పిటిషన్ అని తేల్చింది. విజయ్ ర్యాలీలో జరిగిన తొక్కిసలాట ఘటనపై విచారణ పూర్తయ్యే వరకు టివికె ఎటువంటి బహిరంగ సమావేశాలు, ర్యాలీలు లేదా బహిరంగ సమావేశాలకు అనుమతి ఇవ్వకుండా నిరోధించాలని తమిళనాడు డిజిపి /హెడ్ ఆఫ్ పోలీస్ దాఖలు చేసిన అత్యవసర పిటిషన్ తర్వాత, కోర్టు మొదట ఆదివారం సాయంత్రం 4.30 గంటలకు విజయ్ కేసును విచారించడానికి అంగీకరించింది.

# రాక్ షోతో పాక్ బుట్టలో ట్రంప్!

### వైట్ హౌస్‌లో ట్రంప్‌తో పాక్ పీఎం, ఆర్మీ చీఫ్ భేటీ
### పెట్టెలోని రేర్ ఎర్త్ మినరల్స్ చూపించిన షరీఫ్, మునీర్



**న్యూఢిల్లీ–ప్రజా స్వేచ్ఛ**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను బుట్టలో వేసుకోవడానికి పాకిస్థాన్ ప్రధాన మంత్రి షెహబాజ్ షరీఫ్, ఆర్మీ చీఫ్ అసీం మునీర్ తీవ్రంగా ప్రయత్నించారు. ఇటీవల వీరు ముగ్గురూ వైట్ హౌస్‌లో సమావేశమయ్యారు. దీనికి సంబంధించిన ఓ ఫొటోను వైట్ హౌస్ విడుదల చేసింది. అసీం మునీర్ ఓ పెట్టెలోని రాళ్లను ట్రంప్‌నకు చూపిస్తున్నట్లు, షరీఫ్ చిరునవ్వులు చిందిస్తున్నట్లు, ట్రంప్ ఆసక్తిగా గమనిస్తున్నట్లు ఈ ఫొటోలో కనిపించింది. వీరు ముగ్గురూ ఓవల్ ఆఫీస్‌లో రహస్యంగా సమావేశమైన తర్వాత ఈ ఫొటో విడుదలైంది. షరీఫ్, మునీర్ మిరుమిట్లుగొలిపే రాళ్లను చూపించి ట్రంప్‌ను ముగ్ధుడిని చేయగలిగినట్లు కనిపిస్తున్నది. కొన్ని వారాల క్రితం అమెరికన్ మెటల్స్ కంపెనీ పాకిస్థాన్‌తో ఒప్పందం కుదుర్చుకుంది. 500 మిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టేందుకు ఎంఓయూ కుదుర్చుకుంది.

# ట్రంప్ సుంకాలపై బ్రిక్స్ ఆందోళన

**న్యూయార్క్ –,ప్రజా స్వేచ్ఛ**

వాణిజ్య భాగస్వామ్య దేశాలకు వ్యతిరేకంగా అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాలపై బ్రిక్స్ దేశాలు ఆందోళన వ్యక్తం చేశాయి. గాజాలో ఇజ్రాయిల్ జరుపుతున్న దాడులను కూడా అవి గర్హించాయి. బ్రిక్స్‌తో పాటు భారత్–బ్రెజిల్–దక్షిణాఫ్రికాతో కూడిన ఐబీఎస్‌ఏ ఈ మేరకు ఓ సంయుక్త ప్రకటన విడుదల చేశాయి. పశ్చిమాసియాలో పెరుగుతున్న అస్థిరతపై ఆందోళన వ్యక్తం చేశాయి. ఏప్రిల్ 22న పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని ఐబీఎస్‌ఏ తీవ్రంగా ఖండించింది. ఉక్రెయిన్ ఘర్షణను ప్రస్తావిస్తూ ఉద్రిక్తతలను నివారించాలని, శాంతిని స్థాపించాలని కోరాయి. అయితే బ్రిక్స్ తన తుది ప్రకటనలో ఉక్రెయిన్ ప్రస్తావన తీసుకురాకపోవడం గమనార్హం.



న్యూయార్క్‌లో జరుగుతున్న ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశం సందర్భంగా బ్రిక్స్ సభ్య దేశాల విదేశాంగ మంత్రులు భేటీ అయ్యారు. ఈ సమావేశంలో భారత విదేశాంగ మంత్రి జైశంకర్ ప్రసంగిస్తూ ప్రపంచంలో బహుపాక్షిక వాణిజ్య వ్యవస్థను పరిరక్షించాల్సిన అవసరం ఉన్నదని సభ్య దేశాలకు సూచించారు. నిర్మాణాత్మక మార్పుకు గొంతుకగా నిలవాలని కోరారు. ఏకపక్షవాదం, ఆర్థిక జాతీయతావాదం కారణంగా ఎదురయ్యే ప్రమాదాలపై హెచ్చరికలు చేశారు. ‘పెరుగుతున్న రక్షణ వాదం, సుంకాల అస్థిరత, సుంకేతర అడ్డంకులు వాణిజ్యానికి అడ్డంకిగా మారుతున్నాయి. కాబట్టి బహుపాక్షిక వాణిజ్య వ్యవస్థను బ్రిక్స్ దేశాలు పరిరక్షించాలి’ అని జైశంకర్ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో తెలిపారు. రష్యా నుంచి చమురును కొనుగోలు చేస్తున్నందుకు పాతిక శాతం టారిఫ్‌ను విధించడం సహా మొత్తంగా భారత వస్తువులపై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ 50 శాతం సుంకాలు విధించిన నేపథ్యంలో జైశంకర్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. అల్లకల్లోలంగా ఉన్న ప్రపంచంలో శాంతి పరిరక్షణకు, చర్చలకు, దౌత్యానికి, అంతర్జాతీయ చట్టానికి కట్టుబడి ఉంటామని బ్రిక్స్ సందేశం ఇవ్వాలని జైశంకర్ సూచించారు.


# బీరు కొడితే దోమకాటు



**న్యూఢిల్లీ, --,ప్రజా స్వేచ్ఛ**

బీరు తాగేవాళ్లను, సరిగా స్నానం చేయని వాళ్లను దోమలు ఎక్కువగా కుడుతున్నాయని నెదర్లాండ్స్ పరిశోధకుల తాజా అధ్యయనంలో తేలింది. మద్యం సేవించని వాళ్లతో పోల్చితే బీరు తాగేవాళ్లను దోమలు 35 శాతం అధికంగా కుడుతున్నాయన్న కొత్త సంగతిని పరిశోధకులు కనుగొన్నారు. అంతేగాక, సరిగా స్నానం చేయని వ్యక్తులను, సన్‌స్క్రీన్ లోషన్ వాడని వాళ్లను, ఇతరులు నిద్రపోయిన చోట పడుకున్న వాళ్లను దోమలు ఎక్కువగా టార్గెట్ చేస్తున్నట్టు పరిశోధనలో తేలింది.ఒక మ్యూజికల్ ఫెస్టివల్‌లో పాల్గొన్న 500 మందిని పరిశోధకులు తమ వినూత్న ప్రయోగానికి ఎంచుకున్నారు. పెద్ద సంఖ్యలో దోమలతో ఉన్న బాక్స్‌లో అభ్యర్థులు చేతులు పెట్టగా, ఎవరి చేతులపై దోమలు వాలుతున్నాయన్నది కెమెరాలతో పరిశీలించారు. ఎలాంటి అలవాట్లు ఉంటే దోమకాటుకు ఎక్కువగా గురవుతామన్నది తెలుసుకునేందుకు పరిశోధకులు ఈ అధ్యయనాన్ని చేపట్టినట్టు తెలిసింది

# విడాకుల కోసం లోన్



**న్యూఢిల్లీ, –ప్రజా స్వేచ్ఛ**

వివాహబంధాన్ని తెగదెంపులు చేసుకునేందుకు కొంతమంది పురుషులు అప్పులు కూడా చేస్తున్నారట. విడాకుల సెటిల్‌మెంట్స్ కోసం 42శాతం మంది పురుషులు లోన్లు తీసుకున్నట్టు ‘వన్ ఫైనాన్స్ అడ్వైజరీ కంపెనీ’ సర్వే నివేదిక తెలిపింది.టైర్–1, టైర్–2 నగరాల్లోని విడాకులు పొందిన 1,258 మంది నుంచి సమాచారాన్ని సేకరించగా, విడాకులు పొందేందుకు తాము రూ.5 లక్షల వరకు ఖర్చు చేశామని 49 శాతం పురుషులు, 19 శాతం మంది మహిళలు చెప్పారు. విడాకుల సెటిల్‌మెంట్ తర్వాత అప్పుల్లో కూరుకుపోయామని 29 శాతం మంది పురుషులు తెలిపారు.

# మద్యం అమ్మకాల్లో కర్ణాటక టాప్



**న్యూఢిల్లీ: –,ప్రజా స్వేచ్ఛ**

ఇండియన్ మేడ్ ఫారిన్ లిక్కర్ (ఐఎంఎఫ్ఎల్) అమ్మకాల్లో దక్షిణాది రాష్ట్రాలు టాప్ పొజిషన్‌లో నిలిచాయి. 2024–25 ఆర్థిక సంవత్సరంలో కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, కేరళ, తమిళనాడు, తెలంగాణ, కేంద్ర పాలిత ప్రాంతం పుదుచ్చేరిలలో 23.18 కోట్ల కేసుల ఐఎంఎఫ్ఎల్ అమ్ముడుపోయింది. అంటే దేశంలో జరిగిన అమ్మకాల్లో 58 శాతం ఇక్కడే జరిగాయి. కాన్ఫడరేషన్ ఆఫ్ ఇండియన్ ఆల్కహాలిక్ బెవరేజ్ కంపెనీస్ ఈ సమాచారాన్ని వెల్లడించింది.2024–25 ఆర్థిక సంవత్సరంలో ఐఎంఎఫ్ఎల్ అమ్మకాల్లో దక్షిణాది ఆధిపత్యం దాదాపు పరిపూర్ణంగా ఉంది. 58 శాతం అమ్మకాలు ఇక్కడే జరుగుతున్నాయి. మిగిలిన 42 శాతం దేశంలోని ఇతర రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో జరుగుతున్నది. అయితే, కర్ణాటకలో 6.88 కోట్ల కేసులు అమ్ముడుపోవడంతో ఆ రాష్ట్రం ఈ చార్టులో అగ్రస్థానంలో కొనసాగుతున్నది. ఆ తర్వాతి స్థానంలో ఉన్న తమిళనాడులో 6.47 కోట్ల కేసులు అమ్ముడుపోయాయి.

# ఆయుధాలు వదిలేస్తే పోలీసులు కాల్పులు జరపరు..

### మావోయిస్టులకు అమిత్ షా సందేశం



**న్యూఢిల్లీ,ప్రజా స్వేచ్ఛ**

శాంతిని కోరుకునేవారు తక్షణమే లొంగిపోవాలని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆదివారం చెప్పారు. మావోయిస్టులు కాల్పుల విరమణను కోరుతున్నట్లు వార్తలు వచ్చిన నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ.. “ఇప్పటి వరకు జరిగినది తప్పు అంటూ ఓ లేఖ చక్కర్లు కొడుతున్నది. లొంగిపోవడానికి అంగీకరిస్తూ, కాల్పుల విరమణ జరగాలని కోరుతున్నట్లు దానిలో ఉంది.కాల్పుల విరమణ ఉండదు. లొంగిపోవాలని అనుకుంటే, కాల్పుల విరమణ అవసరం ఉండదు. మీ ఆయుధాలను వదిలిపెట్టండి, పోలీసులు ఒక తూటానైనా పేల్చరు” అని అన్నారు.

# వాట్సాప్‌కు పోటీగా అరైట్టై.. స్వదేశీ యాప్‌ని తీసుకొచ్చిన జోహో

**చెన్నై –ప్రజా స్వేచ్ఛ**

వాట్సాప్ గుత్తాధిపత్యాన్ని సవాల్ చేస్తూ దేశీయంగా అభివృద్ధి చేసిన ఒక నూతన మెసేజింగ్ యాప్ వచ్చేసింది. దీని పేరు ‘అరైట్టై’. తమిళంలో అరైట్టై అంటే కబుర్లు అని అర్థం. చెన్నై కేంద్రంగా పనిచేస్తున్న ప్రముఖ ఐటీ సంస్థ జోహో దీనిని అభివృద్ధి చేసింది. ఇందులో టెక్స్ మెసేజ్‌లు, వాయిస్, వీడియో కాల్స్, మీడియా షేరింగ్, స్టోరీలు, చానల్స్ వంటి ఆధునిక ఫీచర్లు ఉన్నాయి. ముఖ్యంగా, వాయిస్, వీడియో కాల్స్ ఎండ్ టు ఎండ్ ఎన్‌క్రిప్షన్ భద్రతను అందిస్తున్నది.వాట్సాప్ వంటి గ్లోబల్ యాప్‌ల మాదిరిగా కాకుండా అరైట్టై వినియోగదారుల వ్యక్తిగత డాటాను వాణిజ్య ప్రకటనలకు వినియోగించబోమని జోహో హామీ ఇస్తున్నది. డిజిటల్ భద్రత, గోప్యత పట్ల ఆందోళనలో ఉన్న వినియోగదారులను ఇది బలంగా ఆకర్షిస్తున్నది. ఈ యాప్ మొబైల్స్‌తోపాటు డెస్క్‌టాప్, ఆండ్రాయిడ్ టీవీల్లోనూ ఉపయోగించుకోవచ్చు. గతంలో హైక్, టెలిగ్రామ్ వంటి యాప్‌లు వాట్సాప్‌ను సవాల్ చేయాలని చూసినా ఫలితం లేకుండా పోయింది. అయితే, అరైట్టైకి ప్రభుత్వ మద్దతు ఉండటం, మేడిన్ ఇండియా గుర్తింపుతోపాటు డాటా గోప్యత కారణంగా ఇది వాట్సాప్‌కు పోటీ ఇచ్చే అవకాశం ఉందని టెక్ నిపుణులు భావిస్తున్నారు.

## ముగ్గురు మావోయిస్టుల ఎన్‌కౌంటర్..

(మొదటి తరువాయి)

ఈ ఏడాది మార్చి 11న జనరల్ ర్యాంకుల జాబితాను వెల్లడించింది. అభ్యర్థులను ఎంపిక చేసి ఇప్పటికే సర్టిఫికెట్ల పరిశీలన ప్రక్రియను పూర్తి చేశారు. తుది ప్రక్రియ ముగియడంతో ఈ గ్రూప్-2 ఉద్యోగాలకు సంబంధించిన తుది ఫలితాలను విడుదల చేశారు.

## యూఎస్ గోల్డ్‌కార్డ్‌పై.. భారతీయుల ఆసక్తి

(మొదటి తరువాయి)

గా ఇచ్చేవారికి గోల్డ్ కార్డు వస్తుంది. ఈ సొమ్మును తిరిగి చెల్లించరు. ఇది ఈబీ5 మాదిరిగా పెట్టుబడి ఆధారిత వీసా కాదు. ఈ సొమ్మును అమెరికన్ వాణిజ్య, పరిశ్రమలకు ఇచ్చే కంట్రిబ్యూషన్‌గా పరిగణిస్తారు. ఇప్పటికే 2.5 లక్షల మంది ఆసక్తి చూపుతున్నారని అమెరికా కామర్స్ సెక్రటరీ హెూవార్డ్ లుట్నిక్ చెప్పారని సింఘానియా అండ్ కో మేనేజింగ్ పార్టనర్ రోహిత్ జైన్ తెలిపారు. ఇదిలావుండగా, ఎపోనిమస్ లా ఫర్మ్‌ను నడుపుతున్న ప్రాచీ షా మాట్లాడుతూ, గోల్డ్ కార్డ్ పట్ల దక్షిణాసియా క్లయింట్లలో ఆసక్తి తక్కువగా ఉందన్నారు. దీనికి కారణం నాన్ రిఫండబుల్ 1 మిలియన్ డాలర్లు చెల్లించాలనే నిబంధనేనని చెప్పారు. ఇమిగ్రేషన్ లాయర్లు స్పందిస్తూ, కొందరు భారతీయులు ఇతర దేశాలవైపు చూస్తున్నారన్నారు. ట్రంప్ మరోవైపు ప్లాటినం కార్డును తేవడానికి చూస్తున్నారు. ఈ కార్డు, రెసిడెన్సీ పర్మిట్ కోసం 5 మిలియన్ డాలర్లు కంట్రిబ్యూట్ చేయవలసి ఉంటుందని చెప్తున్నారు.

## వారంపాటు వర్షాలు..

(మొదటి తరువాయి)

వెల్లడించింది.ఆ ప్రభావంతో వారంపాటు ఉరుములు, మెరుపులు, బలమైన గాలులతో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. అక్టోబర్ 3, 4 తేదీల్లో భారీ వర్షాలు కురుస్తాయని అధికారులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని పలు జిల్లాలకు వారంపాటు ఎల్లో అలెర్ట్ జారీచేశారు. ఆదివారం వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసినట్టు తెలిపారు.

## 30న సద్దుల బతుకమ్మ

(మొదటి తరువాయి)

రాష్ట్ర ప్రభుత్వం తొలిగించింది. 30వ తేదీ మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా సద్దుల బతుకమ్మ నిర్వహించుకో వాలని అధికారిక ఆదేశాలు జారీ చేసింది. ఈ సందర్భంగా అన్ని జిల్లాల కలెక్టర్లు, స్థానిక అధికారులు ఏర్పాట్లు చేయాలని సూచనలు ఇచ్చింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సర్క్యులర్ జారీ చేశారు.

## ఆస్టరాయిడ్‌పై అణు బాంబుతో దాడి!

చంద్రుడిపైకి వేగంగా దూసుకొస్తున్న ఓ ఆస్టరాయిడ్

చంద్రుడిని 2032లో ఢీకొట్టబోతున్నదని సైంటిస్టులు అంచన

**వాషింగ్టన్,**

చంద్రుడిపైకి వేగంగా దూసుకొస్తున్న ఓ ఆస్టరాయిడ్‌ను అణు బాంబు దాడితో తుత్తునియలు చేయాలని 'నాసా' భావిస్తున్నది. రోదసిలో 'వైఆర్4' అనే ఆస్టరాయిడ్ చంద్రుడిని 2032లో ఢీకొట్టబోతున్నదని సైంటిస్టులు అంచనావేస్తున్నారు. దీనిని అడ్డుకునేందుకు ఒక మెగాటన్ న్యూక్లియర్ బాంబ్‌ను ఆస్టరాయిడ్‌పై ప్రయోగించాలని నాసా సైంటిస్టులు చెబుతున్నారు. 60మీటర్ల వెడల్పున్న ఈ ఆస్టరాయిడ్ ఒకవేళ చంద్రుడిని ఢీకొడితే.. దీని శకలాలు రోదసిలోకి దూసుకొస్తాయి. ఇవి చంద్రుడు, భూమి చుట్టూ తిరుగుతున్న అనేక శాటిలైట్స్, అంతరిక్ష కేంద్రాలను తాకే ముప్పు పొంచివుంది. చిన్న చిన్న పరిమాణంలోనివి కొన్ని భూమిని కూడా తాకొచ్చు.న్యూక్లియర్ బాంబు కాకుండా మరో ఆప్షన్.. 'కైనటిక్ ఇంపాక్టర్'తో ఆస్టరాయిడ్ దిశను మార్చొచ్చు. అయితే ఇందులో చాలా రిస్క్ ఉందని, మన అంచనా తప్పి.. ఆస్టరాయిడ్ భూమి మీదకు దూసుకొచ్చే ప్రమాదం కూడా ఉంటుందని నిపుణులు హెచ్చరించారు. ఆస్టరాయిడ్ కచ్చితంగా చంద్రుడిని ఢీకొనే అవకాశముంటే.. అణు బాంబు దాడి ఒక్కటే మార్గమని సూచిస్తున్నారు.

## దేశానికే ఆదర్శంగా 'కొండారెడ్డిపల్లి'

(మొదటి తరువాయి)

ఆదివారం నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం వంగూరు మండలం కొండారెడ్డిపల్లి గ్రామంలో ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు డా.వంశీకృష్ణ, డా. కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి, డైరీ చైర్మెన్ గుత్తా అమిత్ రెడ్డి, కొండారెడ్డిపల్లి అభివృద్ధి కమిటీ చైర్మెన్ కృష్ణారెడ్డి, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్‌తో కలిసి మంత్రులు పాల్గొని రూ.134 కోట్ల వ్యయంతో కూడిన పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. మరికొన్నింటికి శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజాసంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా సీఎం నాయకత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా ముందుకెళు తోందన్నారు. రాష్ట్రంలో విద్య, వైద్య సేవలు, యువతకు నైపుణ్యాభివృద్ధి వంటి అంశాలకు రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు. కొండారెడ్డిపల్లిలో 516 గృహాలు, ప్రభుత్వ కార్యా లయాలు, ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలన్నింటికీ రూ.10.53 కోట్ల వ్యయంతో సోలార్ విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేసినట్టు చెప్పారు. గ్రామస్తులకు విద్యుత్ వినియోగంలో స్వాతంత్ర్యం కల్పించడమే కాకుండా ఆర్థిక ఆదాయాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందన్నారు. సోలార్ విద్యుత్ వల్ల పర్యావరణ పరిరక్షణ, ఆర్థిక ఆదాయంతో పాటు పునరుత్పత్తి శక్తికి కూడా దోహదం చేస్తుందని తెలిపారు. ప్రతి ఇంటి నుంచి నెలకు 360 యూనిట్లు విద్యుత్ ఉత్పత్తి అవుతుందని, దీంట్లో ఇంటి వినియోగానికి సుమారు 120 యూనిట్లు ఉపయోగిస్తే.. మిగిలినదాన్ని గ్రిడ్‌కు అనుసంధానం చేసినట్టు తెలిపారు. ఇందులో ప్రతి యూనిట్‌కు రూ.5.25 చెల్లించేందుకు విద్యుత్ పంపిణీ సంస్థ లబ్దిదారులతో ఒప్పందం కుదుర్చుకుందన్నారు. సెప్టెంబర్ నెలలో మొత్తం గ్రామం నుంచి సుమారు ఒక లక్ష యూనిట్ల విద్యుత్‌ను గ్రిడ్‌కు పంపారని, తద్వారా గ్రామస్తులకు సుమారు రూ.5 లక్షల ఆదాయం సమకూరిందని తెలిపారు.

# ఆసియాపై భారత్ తిలకం

- పాకిస్తాన్ 146/10, భారత్ 150/5
- ఫైనల్లో పాకిస్తాన్‌పై ఘన విజయం
- రికార్డు 9వ ఆసియా టైటిల్ వశం

**దుబాయ్ -**

తెలుగు తేజం తిలక్ వర్మ (69 నాటౌట్, 53 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్స్‌లు) చితక్కొట్టాడు. ఉత్కంఠభరిత టైటిల్ పోరులో మిస్టర్ కూల్ ఇన్నింగ్స్ ఆడిన తిలక్ వర్మ అజేయ అర్ధ సెంచరీతో భారత్‌కు అద్వితీయ విజయాన్ని అందించాడు. తిలక్ వర్మకుతోడు శివం దూబె (33, 22 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లు), సంజు శాంసన్ (24, 21 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్) రాణించటంతో ఆదివారం దుబారులో జరిగిన ఆసియా కప్ ఫైనల్లో పాకిస్తాన్‌పై భారత్ 5 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. 147 పరుగుల లక్ష్యాన్ని 19.4 ఓవర్లలోనే ఛేదించిన భారత్.. రికార్డు 9వ ఆసియా కప్ టైటిల్‌ను సొంతం చేసుకుంది. తొలుత పాకిస్తాన్ 19.1 ఓవర్లలో 146 పరుగులకు కుప్పకూలింది. స్పిన్నర్లు కుల్‌దీప్ యాదవ్ (4/30), అక్షర్ పటేల్ (2/26), వరుణ్ చక్రవర్తి (2/30), పేసర్ జశ్‌ప్రీత్ బుమ్రా (2/25) సమిష్టిగా రాణించారు. పాక్ ఓపెనర్లు ఫర్హాన్ (57, 38 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్స్‌లు), ఫకర్ జమాన్ (46, 35 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లు) మెరిసినా.. మిడిల్, లోయర్ ఆర్డర్ స్పిన్ మాయకు కుప్పకూలింది. ఆసియా కప్ ఫైనల్లో భారత్, పాకిస్తాన్ తొలిసారి తలపడగా.. టీమ్ ఇండియా అలవోక విజయం అందుకుంది.




**తిలక్ వర్మ షో**

147 పరుగుల ఛేదనలో భారత్ దారుణంగా తడబడింది. ఫామ్‌లో ఉన్న అభిషేక్ శర్మ (5) సహా శుభ్‌మన్ గిల్ (12), సూర్యకుమార్ యాదవ్ (1) తొలి నాలుగు ఓవర్లకే డగౌట్‌కు చేరారు. పాక్ పేసర్లు ఉత్సాహంలో విజృభిస్తున్న వేళ క్రీజులోకి వచ్చిన తిలక్ వర్మ (69 నాటౌట్) అసమాన ఇన్నింగ్స్ ఆడాడు. ఒత్తిడిలో ఎంతో సంయమనంతో ఆడిన తిలక్ ఆఖరు ఐదు ఓవర్లలో జూలు విదిల్చాడు. మూడు ఫోర్లు, మూడు సిక్సర్లు బాదిన తిలక్ 41 బంతుల్లో అర్థ సెంచరీ సాధించాడు. తొలుత సంజు శాంసన్ (24)తో కలిసి నాల్గో వికెట్‌కు 50 బంతుల్లో 57 పరుగులు జోడించాడు. శివం దూబె (33)తో కలిసి ఐదో వికెట్‌కు 40 బంతుల్లోనే 60 పరుగులు పిండుకున్నాడు. దూబె సైతం రెండేసి సిక్సర్లు, ఫోర్లతో మెరువగా.. పాక్ బౌలర్లు ఒత్తిడిలో కూరుకున్నారు. ఆఖర్లో దూబె అవుటైనా.. రింకు సింగ్ (4 నాటౌట్) విన్నింగ్ షాట్‌తో లాంఛనం ముగించాడు. పాక్ బౌలర్లలో ఫహీమ్ అష్రాఫ్ (3/29) మూడు వికెట్లు పడగొట్టాడు.

**స్పిన్ మాయాజాలం**

టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు వచ్చిన పాకిస్తాన్‌కు ఓపెనర్లు ఫర్హాన్ (57), ఫకర్ జమాన్ (46) అదిరే ఆరంభం అందించారు. ఫర్మాన్ భారత బౌలర్లపై ఎదురుదాడి చేశాడు. మరో ఎండ్‌లో ఫకర్ జమాన్ చక్కటి సహకారం అందించాడు. ఫర్హాన్ దండెత్తటంతో స్పిన్నర్ కుల్‌దీప్ యాదవ్ తొలి రెండు ఓవర్లలోనే 23 పరుగులు సమర్పించుకున్నాడు. ఫర్హాన్ ఐదు ఫోర్లు, రెండు సిక్సర్లతో 35 బంతుల్లో అర్ధ సెంచరీ బాదాడు. ఫర్హాన్ జోరుతో పాకిస్తాన్ భారీ స్కోరు దిశగా సాగింది. పవర్‌ప్లేలో వికెట్ పడలేదు, దీంతో భారత బౌలర్లు ఒత్తిడిలో పడ్డారు. ఇన్నింగ్స్ పదో ఓవర్లో వరుణ్ చక్రవర్తి మాయకు ఫర్హాన్ నిష్క్రమించాడు. దీంతో భారత్ కాస్త తేరుకుంది.

**మాయ చేశారు**

పాకిస్తాన్ ఓ దశలో 113/1తో పటిష్టంగా నిలిచింది. 200 పరుగులపై కన్నేసిన పాక్‌ను బౌలర్లు సమిష్టిగా కొట్టారు. దీంతో పాక్ చివరి 9 వికెట్లను 33 పరుగులకే కోల్పోయింది. తొలుత తడబడిన కుల్‌దీప్.. తన ఆఖరు ఓవర్లో ఏకంగా మూడు వికెట్లు పడగొట్టాడు. వరుణ్ ఓవర్లో భారీ సిక్సర్ బాదిన ఫకర్ జమాన్.. తర్వాతి బంతికి వికెట్ కోల్పోయాడు. ఇక్కడ్నుంచి నిలకడగా వికెట్లు పడగొట్టిన భారత్.. మ్యాచ్‌ను చేతుల్లోకి తీసుకుంది. టాప్-3 బ్యాటర్లు ఫర్హాన్, ఫకర్, ఆయుబ్ (14) మినహా ఆ జట్టులో మరో బ్యాటర్ రాణించలేదు. హరీశ్ (0), సల్మాన్ (8), హుస్సేన్ (1), నవాజ్ (6), షహీన్ షా (0), ఫహీమ్ (0), రవూఫ్ (6)లు తేలిపోయారు. 19.1 ఓవర్లలో 146 పరుగులకు పాకిస్తాన్ కథ ముగిసింది. భారత బౌలర్లలో బుమ్రా (2/25), వరుణ్ (2/30), అక్షర్ (2/26), కుల్‌దీప్ (4/30) రాణించారు.

# భూములు గుంజుకోం.. రైతులను మెప్పిస్తాం

(మొదటి తరువాయి)

వేదికగా ఎఫ్‌సీడీఏ భవనం సహా రావిర్యాల నుంచి ఆమనగల్ వరకు నిర్మించనున్న రేడియల్ రోడ్లకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌తో కలిసి సీఎం శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు. 'ఇక సచివాలయంలో కాకుండా 'ఫ్యూచర్‌సిటీ ఆఫీసులో కూర్చొంటా.. నెలకు మూడు సార్లు ఇక్కడే ఉంటా' అని సీఎం తెలిపారు. పెట్టుబ డిదారులనే కాదు.. మొత్తం ప్రపంచాన్ని ఇక్కడికే రప్పిస్తానని, ఏ అభివృద్ధి కార్యక్రమమైా నా ఇకపై ఇక్కడి నుంచే చేపడుతానని చెప్పారు.



తనతో పాటు ఉపముఖ్యమంత్రి భట్టి కూడా నెలకు నాలుగు సార్లు ఇక్కడికి వచ్చి తన కార్యకలాపాలను కొనసాగిస్తారన్నారు. సింగరే ణి సంస్థ కోసం 10 ఎకరాలు కేటాయించి, 2026 డిసెంబర్‌లోగా ఆఫీసును ప్రారంభించాల్సిం దిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. విజయ దశమి మనకు విజయాలను చేకూరుస్తోందన్నారు. వాతావరణ శాఖ చెప్పినట్టు నాలుగైదు రోజుల నుంచి విపరీతమైన వర్షాల వల్ల ఎవరూ బయటికి వెళ్లలేదని, కానీ మంచి సంకల్పంతో చేపట్టిన 'నవ్య.. భవ్య.. భారత్ ఫ్యూచర్‌సిటీ' శంకుస్థాపన కోసం ఈ రోజు వర్షం సహకరించిందన్నారు. ఇక్కడ రేవంత్‌రెడ్డికి భూములున్నాయని ఆయన కోసమే నగరం కడుతున్నారంటూ చాలా మంది కుట్రలు, కుతంత్రాలు చేస్తూ ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. భూములుంటే భూమి మీదే ఉంటుందని, రహస్యంగా దాచుకోవడానికి నా దగ్గరేమీ లేదని, దానికి రికార్డులు ఉంటాయని, తన గురించో.. తన సహచర మంత్రుల గురించో ఆలోచన చేయడం లేదని, తామంతా రేపటి తరాల కోసమే ఆలోచన చేస్తున్నామని సీఎం ఉద్ఘాటించారు. 436 ఏండ్ల క్రితం కులీకుతుబ్ షాహీ హైదరాబాద్ నగరానికి పునాదులు వేసినప్పుడు చెరువులు, నదుల్లో ఏ విధంగా చేపల సముహం ఉండేదో.. అదే విధంగా హైదరాబాద్ విరజిల్లాలని ఆకాంక్షించారు. అలాగే, నిజాం నవాబ్ 226 ఏండ్ల క్రితం సికింద్రాబాద్ ప్రాంతాన్ని అభివృద్ధి చేశారని తెలిపారు. ఆనాడు చంద్రబాబు, వైఎస్సార్ తమకెందుకు అనుకుని ఉంటే.. హైటెక్‌సిటీ, ఔటర్‌రింగ్‌రోడ్డు, శంషాబాద్ ఎయిర్‌పోర్టు వచ్చేవి కాదన్నారు. ఆనాటి నాయకుల ఆలోచన వల్లనే ఫార్మా, ఐటీ రంగంలో ప్రపంచంతో పోటీపడుతున్నామని తెలిపారు. న్యూయార్క్, జపాన్, సింగపూర్, దుబారు తరహాలో ఫ్యూచర్‌సిటీ గురించి గొప్పగా చెప్పుకునేలా తీర్చిదిద్దుతామన్నారు.తమకు పదేండ్లు అవకాశం ఇస్తే.. న్యూయార్క్‌లో ఉన్నవాళ్లు కూడా ఫ్యూచర్ సిటీ గురించి గొప్పగా చెప్పుకునేలా అభివృద్ధి చేస్తామని స్పష్టంచేశారు. అలాగే, ఫ్యూచర్‌సిటీ నుంచి శ్రీశైలం వరకు 100 మీటర్ల రోడ్డు వేస్తున్నామని అన్నారు. ఇటు ఫ్యూచర్‌సిటీ నుంచి అటు బెంగళూరు వరకు రోడ్డు సహా బుల్లెట్ ట్రైన్ మంజూరు చేయించుకున్నామని తెలిపారు. దక్షిణ భారతదేశంలో పోర్టు లేని రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని, ఈ కొరతను తీర్చేందుకు మచిలీపట్నం వరకు రోడ్డు వేస్తున్నామన్నారు. ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతి మీదుగా చెన్నై వరకు బుల్లెట్ ట్రైన్‌కు కేంద్రం అనుమతి ఇచ్చిందన్నారు. ఫ్యూచర్‌సిటీలో ఓవర్‌హెడ్ విద్యుత్ లైన్లు కూడా తొలగించి, యూజీ కేబుల్స్ వేయబోతున్నట్టు చెప్పారు

# రేవంత్‌రెడ్డి నల్లమల్ల పులి కాదు..పిల్లి

(మొదటి తరువాయి)

ప్రభుత్వాలు వ్యతిరేకించిన విషయాన్ని గుర్తుచేశారు. ఆదివారం నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేటలో నిర్వహించిన 'బీఆర్ఎస్ జన గర్జన' సభలో కేటీఆర్ మాట్లాడారు. ఆల్మట్టి ఎత్తు పెరిగితే కొడంగల్ లిఫ్ట్, పాలమూరు ఎత్తిపోతలు, శ్రీశైలం డ్యామ్ నిరుపయోగంగా మారతాయన్నారు. దక్షిణ తెలంగాణను ఎండబెట్టే కుట్రలపై ఢిల్లీలో రాహుల్ గాంధీ, ఇక్కడ రేవంత్‌రెడ్డి ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు. సీఎం పదవి కాపాడుకునేందుకే రేవంత్ మౌనంగా ఉన్నారని చెప్పారు. ఏ రోజుకైనా తెలంగాణ ప్రయోజనాల కోసం కొట్లాడేది ఒక్క కేసీఆర్ మాత్రమేనని స్పష్టం చేశారు. రేవంత్‌రెడ్డికి దమ్ముంటే కర్నాటక ముఖ్యమంత్రిని ఢిల్లీకి పిలిపించి రాహుల్ గాంధీతో మాట్లాడించి, ఆల్మట్టి ఎత్తు పెంపును ఆపించాలని సవాల్ విసిరారు. లేదంటే గులాబీ దండే స్వయంగా వెళ్లి అడ్డుకుంటుందని హెచ్చరించారు. కేసీఆర్‌కు పేరు వస్తుందన్న అక్కసుతో బీఆర్ఎస్ హయాంలో 90శాతం పూర్తయిన పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని కాంగ్రెస్ పక్కనపెట్టిందని విమర్శించారు. ఆ ప్రాజెక్టుతో ఏ సంబంధం లేని జైపాల్‌రెడ్డి పేరు పెట్టడం విడ్డూరంగా ఉందన్నారు. 70వేల ఎకరాలకు నీళ్లిచ్చేందుకు రూ.1350 కోట్లతో అచ్చంపేట లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని బీఆర్ఎస్ హయాంలో మంజూరు చేశామని, అచ్చంపేట బిడ్డ అని చెప్పుకునే రేవంత్‌రెడ్డి ఆ పథకాన్ని పూర్తి చేయకుండా పక్కన పెట్టారని ఆరోపించారు.

**స్థానిక ఎన్నికల్లో ఆ రెండు పార్టీలను బొంద పెట్టాలి**

ఆరు గ్యారంటీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలోని ప్రతి వర్గాన్ని దారుణంగా మోసం చేసిందని కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ దోఖాను ప్రజలకు గుర్తుచేయడానికే 'కాంగ్రెస్ బకాయి కార్డు' ఉద్యమాన్ని ప్రారంభిం చామని అన్నారు. ఓట్లు అడగడానికి వచ్చే కాంగ్రెస్ నేతలను ప్రజలు ఈ బాకీ కార్డు చూపించి నిలదీయాలని, ఇదే ప్రజల చేతుల్లోని బ్రహ్మాస్త్రమని తెలిపారు. రియల్ ఎస్టేట్ దందాలతో వందల కోట్లు సంపాదిస్తున్న కాంగ్రెస్ నేతలు ఓటుకు రూ.5వేలు ఇచ్చినా, బాకీ డబ్బులు ఎప్పుడు ఇస్తారని నిలదీయాలని సూచించారు. కాంగ్రెస్ నేతలు డబ్బులిచ్చి ప్రమాణాలు చేయించినా, ఉత్తుత్తి ప్రమాణాలు చేసి కారు గుర్తుకే ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. యూరియా ఇవ్వకుండా, రైతుబంధు వేయకుండా, వడ్లకు బోనస్ ప్రకటించకుండా రేవంత్‌రెడ్డి రైతులను అరిగోస పెడుతున్నారని విమర్శించారు.తెలంగాణలో నడుస్తున్నది కాంగ్రెస్-బీజేపీ జాయింట్ వెంచర్ ప్రభుత్వమని కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు. గతేడాది సెప్టెంబర్ 27న పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై ఈడీ దాడుల్లో నోట్ల కట్టలు దొరికాయని ప్రచారం చేశారని, కానీ ఆయన కాంగ్రెస్‌లో చేరి, ఏడాది గడిచినా ఈడీ నోరు మెదపడం లేదని, ఇదే వారి అవగాహనకు నిదర్శనమన్నారు.

## సంపాదకీయం

# నిస్సిగ్గు



సిగ్గూ ఎగ్గూలేని వాళ్లు కొందరుంటారు. ఎవరేమనుకున్నా, ఛీ కొడుతున్నా వాళ్లు చేస్తున్న పని మానుకోరు. కనీసం సరిచేసుకోరు. వాళ్లని మూరు?లు అంటారు. అంటే మాత్రం ఏముంది? ఉమ్మేసినా దులుపుకుని పోయే రకం కదా! ఇంకొందరు క్రూరులు, ఉన్మాదులుంటారు. ఇది మరీ డేంజరస్. మానవత్వానికి బద్ధ విరోధులు. ఈరెండు రకాలవాళ్లూ ఊరకనే పుట్టుకురారు. స్వార్థం, ఆధిపత్యం దాని అంత:సుత్రాలు. ఆధిపత్యానికీ ఆర్థిక అజామాయిషే కారణంగా ఉంటుంది. అది వేరేకథ. మానవ సమూహాలలో ఇలాంటి ఆధిపత్య అహంకార పూరితమైన ప్రవర్తనలు ఒళ్లు జలధరించేలా ఉంటాయి. ప్రపంచాన్ని ఒక వేదికగా తీసుకున్నప్పుడు ఆధిపత్యపు అగ్రదేశపు అహంకార పూరిత అఘాయిత్యాలను మనం చూడవచ్చు. ఇక కుటుంబం వేదికయితే ఇక్కడా అలాంటి పెత్తనమే కనపడుతుంది. అక్కడ ఘర్షణ యుద్ధానికి, విధ్వంసానికి దారితీస్తే, ఇక్కడ తగాదాగా బహిర్గతమవుతుంది. అందుకనే పెట్టుబడిదారీ సమాజపు అత్యున్నత దశ సామ్రాజ్యవాదంగా బయటపడుతుంది. అప్పుడు సామ్రాజ్యవాదం ఎక్కడ ఉంటే అక్కడల్లా యుద్ధం, మానవహననం జరుగుతూనే ఉంటాయి. ఇది సిద్ధాంతకర్తలూ చెప్పారు. చరిత్ర పొడవునా రుజువవుతూనే ఉంది. విచిత్రమైన విషయమేమంటే ఈనాడు ప్రపంచంలో అగ్రరాజ్యంగా, ఆధిపత్యం చెలాయిస్తున్న సామ్రాజ్య వాద దేశం అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మాత్రం ప్రపంచంలో ఏడు యుద్ధాలను ఆపాననీ, ప్రపంచ నోబుల్ శాంతి బహుమతికి పూర్తిగా అర్హత నాకు ఉందనీ చెబుతున్నాడు. ట్రంప్ అండతోనే గాజాలో నిత్యం రక్తం పారిస్తున్న ఇజ్రాయిల్ నేత నెతన్యాహుయే ట్రంప్‌కు శాంతి బహుమతి కోసం ప్రతిపాదించడం ఒక విరోదాభాస. పులులకు తోడేళ్ల కితాబులాగ. ఈ రోజుకు కూడా ఇజ్రాయిల్ పాలస్తీనా గాజాలో నిత్యం ప్రజలను చంపుతూ ఏకపక్షంగా దాడులు చేస్తున్న విషయం అమెరికా కనుసన్నలలోనే జరుగుతుంటే, ట్రంప్ శాంతి కాముకునిగా ఫోజులు పెట్టడం ప్రపంచ విడ్డూరం కాదా! ఎవరేమి అసహ్యించుకుంటే ఏమిటి? ఎందరు ముక్కున వేలేసుకుంటే వీళ్లకేమిటి! గత రెండేండ్లుగా బాంబులేస్తూ పసిపిల్లలను, మహిళలను నిర్ధాక్షణ్యంగా ఇజ్రాయిల్ చంపుతుంటే, గాజాలో ఆకలితో అనారోగ్యంతో కేకలు పెడుతున్న జనానికి సహాయం చేసే బృందాలపైనా బాంబులేసి నిరోధించడాన్ని, అమాన వీయంగా సమర్థిస్తున్న అమెరికా, శాంతి వచనాలు పలకడాన్ని బుద్ధిగా వీక్షిస్తున్న దేశాలనూ, వాటి అధినాయకులనూ ఛీకొట్టి , దోషులుగా నిలబెట్టటం తప్ప ఏం చేయగలం! కొద్దిగయినా సిగ్గుండాలి కదా! తనకుతాను తడిమి చూసుకోవాలి కదా%ౌ% మొన్న ఐక్యరాజ్యసమితి సాధారణ సభలో ఇజ్రాయిల్ నేత ప్రసంగిస్తుండగా, బహిష్కరిస్తూ అనేక దేశాలు, అమెరికా మిత్ర దేశాలు సైతం వాకౌట్ చేస్తూ బయటకు వెళ్లిపోయాయి. నిరసన తెలియజేశాయి. అయినా నిస్సిగ్గుగా నెతన్యాహూ విషం కక్కుతూ మాట్లాడుతూనే ఉండటం మనం చూడవచ్చు. కానీ సభలో ఉన్న భారతదేశం మాత్రం ఏమీ స్పందించకపోవడం దారుణమైన విషయం. మనం చూస్తుండగానే గాజాలో అరవై ఐదు వేలకు పైగా ప్రజలను ఇజ్రాయిల్ సైన్యం చంపేసింది. ఆకలిబాధలు తీవ్రతరమయ్యాయి. అందుకనే ఐక్యరాజ్యసమితి ముక్తకంఠంతో దీన్ని ఖండిస్తున్నది. పాలస్తీనా దేశమే లేకుండా చేయాలన్న నియంతలు వీధిరౌడీల్లా బెదిరింపులకు దిగుతున్నారు. బ్రిటన్,ఫ్రాన్స్, కెనడా, బెల్జియం, ఆస్ట్రేలియా, అరబ్, లాటిన్ అమెరికా దేశాలు, ఇటలీ, మొదలైన దేశాలలో పాలస్తీనాకు సంఘీభావంగా ప్రదర్శనలు చేశారు. మద్దతుగా నిలిచారు. అంతెందుకు ఇజ్రాయిల్‌లో, అమెరికాలోనూ జనం, వీరి దుశ్చర్యలను ఖండిస్తూ నినదించారు. అయినా వాళ్లు ఖాతర చేయరు. పాలస్తీనాను దేశంగా గుర్తిస్తున్నామని ఇప్పటికీ నూట యాభై దేశాలు ప్రకటించాయి. పాలస్తీనాలో జరుగుతున్న విధ్వంసాన్ని నరమేధాన్ని చూస్తున్న ప్రతిదేశమూ, ప్రజలూ స్పందిస్తున్నారు. కానీ ఇంత అమానవీయ దుశ్చర్య కొనసాగుతుంటే ఏమీ పట్టనట్టు మన ప్రధాని మోడీ వ్యవహరించడం అత్యంత దారుణమైన విషయం. కనీస నైతికత, మానవత లేనివారే మోడీలా పూర్తిమౌనం వహిస్తారని కాంగ్రెస్ నాయకురాలు సోనియాగాంధీ విమర్శించారు. పాలస్తీనాకు మద్దతుగా భారత్ తన చారిత్రక కర్తవ్యాన్ని, నాయకత్వ పాత్రను పోషించాలని కోరారు. యు.ఎన్. సెక్రటరీ జనరల్ కూడా ఇజ్రాయిల్ దమనకాండను ఖండించి, వెంటనే దాడులు ఆపాలని కోరారు. ఎవరేమి కోరిననేమి! మానవ హంతకులకు హృదయమెక్కడ ఉంటుంది. వారి ఆధి.పత్యాన్ని, నియంతృత్వాన్ని నిలువరించేది ప్రజాచైతన్యమొక్కటే. విధ్వంసానికి బలి అవుతున్న బాధితుల పక్షాన నిలబడటం మన కర్తవ్యం.



## ఫ్యూచర్ సిటీ నిర్మాణం..
# ప్రపంచం అబ్బురపడేలా చేస్తాం

- విదేశాల గురించి ఇంకెన్నాళ్లు మాట్లాడుకుందాం?
- బయటి దేశాలవారు గొప్పగా చెప్పుకొనేలా చేస్తా
- పదేళ్లలో ఫార్చ్యూన్ కంపెనీలన్నీ ఫ్యూచర్ సిటీలోనే
- రైతులకు అభ్యంతరాలుంటే మాట్లాడుకుందాం
- రియల్ ఎస్టేట్ కోసమే అంటూ నాపై విమర్శలు
- పార్టీల ఉచ్చులో పడి కోర్టులకెళ్లి నష్టపోవద్దు
- ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతికి బుల్లెట్ రైలు
- అండర్ గ్రౌండ్ విద్యుత్తు లైన్: సీఎం రేవంత్‌రెడ్డి
- ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి శంకుస్థాపన
- మూసీ పునరుజ్జీవానికి సహకరించాలి
- పేదలకు అన్యాయం జరిగే పని ఏదీ చేయను
- ఎన్ కన్వెన్షన్‌పై నాగార్జునకు ముందు చెప్పాం.. తర్వాత ఆయనే సహకరించారు
- బతుకమ్మకుంటకు వీహెచ్ పేరు: సీఎం రేవంత్
- అంబర్‌పేటలో బతుకమ్మ కుంట ప్రారంభోత్సవం



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు
తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్
నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

**హైదరాబాద్/-ప్రజా స్వేచ్ఛ**


భారత్ ఫ్యూచర్ సిటీని ప్రపంచం అబ్బురపడేలా నిర్మిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. న్యూయార్క్‌ను మరిపించే నగరాన్ని కడతామన్నారు. దుబాయి, న్యూయార్క్, టోక్యో, సింగపూర్ వంటి ప్రాంతాలకు వెళ్లివచ్చి అద్భుతంగా ఉన్నాయంటూ ఇంకెన్నాళ్లు గొప్పగా చెప్పుకొంటామని ప్రశ్నించారు. మన ప్రాంతం గురించి బయటి దేశాలవారు గొప్పగా చెప్పుకొనేలా చేయాలన్నదే తన సంకల్పమని ప్రకటించారు. అందుకే భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మించాలని, ప్రపంచమంతా దీనివైపే చూసేలా చేయాలని తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రానున్న పదేళ్లలో ప్రపంచంలో ఉండే ఫార్చ్యూన్ 500 కంపెనీలు ఈ సిటీలో ఉండాలన్నదే లక్ష్యమని చెప్పారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్‌ఖాన్‌పేటలో భారత్ ఫ్యూచర్ సిటీ డెవల్‌పమెంట్ అథారిటీ కార్యాలయానికి, గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్-1 నిర్మాణాలకు సీఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, "ఫ్యూచర్ సిటీని గొప్ప నగరంగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం ప్రణాళికలు వేస్తోంది. ఇందుకు ప్రజలందరి సహకారం కావాలి. చిన్న చిన్న సమస్యలేవైనా ఉంటే పరిష్కరించుకుందాం. ప్రభుత్వం ఉదారంగా మిమ్మల్ని ఆదుకునేందుకు సిద్ధంగా ఉంది. నేను కూర్చుని మీ సమస్యలను పరిష్కరిస్తాను. రాజకీయ పార్టీల ఉచ్చులో పడి కోర్టులకు వెళ్లి నష్టపోవద్దు. తక్షణమే మీ సమస్యలను పరిష్కరించాలని మా అధికారులను ఆదేశిస్తున్నాను. అందరికీ న్యాయం చేయాలనేదే మా ప్రయత్నం" అని అన్నారు. వచ్చే డిసెంబరులో ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కార్యాలయ భవనాన్ని, స్కిల్ యూనివర్సిటీని పూర్తి చేస్తామని సీఎం రేవంత్ తెలిపారు. అప్పుడు నెలకు మూడుసార్లు ఇక్కడికే వచ్చి ఇక్కడి నుంచే కార్యకలాపాలు నిర్వహిస్తామన్నారు. ప్రపంచంలో ఎవరు ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు వచ్చినా ఫ్యూచర్ సిటీ డెవల్‌పమెంట్ అథారిటీ కార్యాలయంలోనే కూర్చుని మాట్లాడతానని, ప్రపంచాన్ని ఇక్కడికే రప్పిస్తానని అన్నారు. ఫ్యూచర్ సిటీపై కొందరు కావాలనే రాజకీయం చేస్తున్నారని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. రియల్ ఎస్టేట్ కోసమే ఫ్యూచర్ సిటీ అంటున్నారని, తనకు ఇక్కడ భూములున్నాయంటూ దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. భూములుంటే వాటిని ఎవరైనా లాకర్‌లో పెట్టుకుని తిరుగుతారా? వాటిని దాచిపెడితే దాగేవా? అని ప్రశ్నించారు. అర్థంలేని విమర్శలు చేస్తున్నారని తప్పుబట్టారు. "ఆనాడు కులీ కుతుబ్‌షా హైదరాబాద్ నగరానికి అంకురార్పణ చేశారు. నిజాం కాలంలో సికింద్రాబాద్‌ను అభివృద్ధి చేశారు. ఆ తర్వాత ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చేసిన ముందుచూపు ఆలోచన వల్లే నేడు హైటెక్ సిటీ, శంషాబాద్ ఎయిర్‌పోర్టు, సైబరాబాద్, సిలికాన్ వ్యాలీ, ఔటర్ రింగ్‌రోడ్డు సదుపాయాలు వచ్చాయి" అని సీఎం అన్నారు. ఒక గొప్ప నగరాన్ని నిర్మించడానికి ఉండాల్సిన అర్హతలన్నీ భారత్ ఫ్యూచర్ సిటీకి ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. దక్షిణ భారతదేశంలో పోర్టు లేని రాష్ట్రం తెలంగాణ ఒక్కటేనని, ఫ్యూచర్ సిటీ నుంచి మచిలీపట్నం గ్రీన్‌ఫీల్డ్ హైవేలో డ్రై పోర్ట్ ఏర్పాటు చేసుకోబోతున్నామని తెలిపారు. ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతి వరకు బుల్లెట్ ట్రైన్ ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించిందని చెప్పారు. సింగరేణి కార్పొరేట్ కార్యాలయ నిర్మాణానికి ఫ్యూచర్ సిటీలో పది ఎకరాలు కేటాయించాలని డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి శ్రీధర్‌బాబుకు సూచించారు. 2026 డిసెంబరులోగా ఆ కార్యాలయ నిర్మాణం పూర్తిచేసుకునేలా చూడాలన్నారు. మంచి ఆలోచనతో ఈ అభివృద్ధి కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని, రాజకీయం చేయొద్దని కోరారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. భవిష్యత్తు అంతా ఫ్యూచర్ సిటీదేనని, ఏఐ టెక్నాలజీతో రూపుదిద్దుకోనున్న ఈ సిటీ ప్రపంచానికే తలమాణికం కాబోతోందని అన్నారు.

# అర్జెంటీనాలో మహిళల దారుణ హత్య

**నిందితులను శిక్షించాలని పార్లమెంట్‌కు కవాతు**
**వీడియోలను సోషల్ మీడియాలో ప్రత్యక్ష ప్రసారం చేసిన కిరాతకులు**

**బ్యూనస్ ఎయిర్స్ -ప్రజా స్వేచ్ఛ**

అర్జెంటీనాలో ముగ్గురు మహిళల దారుణ హత్య ప్రకంపనలు సృష్టించింది. హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఆదివారం రాజధాని బ్యూనస్ ఎయిర్స్‌లో వేలాదిమంది ఆందోళనకారులు పార్లమెంట్‌కు కవాతు నిర్వహించారు. పోలీసులు అడ్డుకోవడంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది. వారిని కఠినంగా శిక్షించాలని, భాదితులకు న్యాయం చేయాలని, స్త్రీ హత్యలను నివారించాలని వారు డిమాండ్ చేశారు. కిరాతకులు హత్య చేసిన



వీడియోలను సోషల్ మీడియాలో ( ఇన్‌స్టాగ్రాం) ప్రత్యక్ష ప్రసారం చేయడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తంచేశారు. అయితే మేటా సంస్థ దీన్ని దృవీకరించలేదు. నిరసనలు దేశంలోని ఇతర ప్రాంతాలకు విస్తరించాయి. మృతి చెందిన మహిళలు లారా గుట్రేజ్ ( 15 ), మోరెనా వెర్డి (20), బ్రెండా డెల్ కాస్టుల్లో (20)గా గుర్తించారు. ఈ ముగ్గురు 19వ తేదీ నుండి కనిపించకుండాపోయారు. ఐదు రోజుల అనంతరం బుదవారం ఓ ఇంటి వెనకాల వారి మృతదేహాలను కనుగోన్నారు. ఇది డ్రగ్స్ ముఠా పనేనని, బలీవియా సరిహద్దుల్లో ఐదుగురు అనుమానితులను పట్టుకున్నామని పోలీసులు తెలిపారు. అయితే అర్జెంటీనా అధ్యక్షుడు జేవియర్ మిలే అసలైన నిందితులను కాపాడుతున్నారని ఆందోళనకారులు విమర్శిస్తున్నారు. మరోవైపు తీవ్ర వ్యతిరేకత ఎదుర్కొంటున్న మిలే ప్రభుత్వం ఈ ఘటనతో అక్టోబర్‌లో జరిగే ఎన్నికల్లో ఎదురీత తప్పదని విశ్లేషకులు భావిస్తున్నారు.

# కూకట్ పల్లి సర్కిల్ పరిధిలో ఘనంగా బతుకమ్మ సంబురాలు

**రామారావు నగర్ ప్రాంతాలు బతుకమ్మ సంబరాలతో కళకళలాడాయి**



**కూకట్‌పల్లి,-,ప్రజా స్వేచ్ఛ**

బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు గౌరమ్మ ఉయ్యాలో అంటూ స్త్రీలు సమూహాలుగా పాడిన పాటలతో వీధులన్నీ మారుమోగాయి.తీరొక్క పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలను మహిళలు కూడళ్లకు తీసుకువచ్చి గుంపులుగా చేరి పాటలతో,ఆటలతో హోరెత్తించారు.రామరావు నగర్‌లో ఆడపిల్లల నుంచి పెద్దవారిదాకా అందరూ ఉత్సాహంగా పాల్గొని పండుగను జాతర వాతావరణంలో కొనసాగించారు చప్పట్లు చరుస్తూ పాటకు తగ్గట్టే ఆటలాడుతూ,పూల వర్షం కురిపించినట్లుగా ఆనందం పంచుకున్నారు.పూల సువాసన,పాటల రాగాలు,చప్పట్ల శబ్దాలతో ప్రాంతమంతా ఉత్సవ మయవాతావరణాన్ని సంతరించుకుంది.మహిళలు ఒకే తీరులో వలయంగా కూర్చుని ఆటలాడటం,పాటలు పాడటం చూసి చిన్నారులు కూడా ఉత్సాహంతో పాల్గొన్నారు.సాయంత్రం వరకు సాగిన ఈ అట్ల బతుకమ్మ వేడుకల్లో స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొని ఒకరితో ఒకరు శుభాకాంక్షలు పంచుకున్నారు రామారావు నగర్ అంతా పూల వర్ణాలతో మెరిసిపోతూ అట్ల బతుకమ్మ జాతర ఘనంగా ముగిసింది.

# నేడు పటాన్చెరులో సద్దుల బతుకమ్మ సంబరాలు

**-ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు**
**-సినీ,జానపద కళాకారులచే సాంస్కృతిక కళారూపాలు సంగీత విభావరి**
**-ఉత్తమ బతుకమ్మలకు నగదు బహుమతులు,పట్టు చీరలు**



**పటాన్ చేరు ప్రతినిధి-,ప్రజా స్వేచ్ఛ**

తెలంగాణ ఆడపడుచులు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించుకునే సద్దుల బతుకమ్మ సందర్భంగా. సోమవారం సాయంత్రం పటాన్చెరు పట్టణంలోని సాకి చెరువు కట్టపై భారీ ఎత్తున సద్దుల బతుకమ్మ పండుగ నిర్వహించబోతున్నట్లు పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు ఆదివారం సాయంత్రం సాకి చెరువు కట్టపై సద్దుల బతుకమ్మ ఏర్పాట్లను ఆయన స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రతి సంవత్సరం లాగానే సాకి చెరువు కట్టపై భారీ స్థాయిలో బతుకమ్మ పండుగ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. సినీ జానపద కళాకారులచే సాంస్కృతిక కార్యక్రమాలు, సంగీత విభావరి తో పాటు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు బతుకమ్మ పండుగ విశిష్టతను ప్రతిబింబించే బతుకమ్మలకు నగదు బహుమతులతో పాటు పట్టు చీరలు అందజేయనున్నట్లు తెలిపారు బతుకమ్మ ఘాట్ వద్ద మహిళలకు ఇబ్బందులు తలెత్తకుండా జిహెచ్ఎంసి సిబ్బందితోపాటు పోలీసులు సైతం అందుబాటులో ఉంటారని తెలిపారు పటాన్చెరు డివిజన్ పరిధిలోని మహిళలందరూ భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# మెడల్స్ సాధించిన విద్యార్థులకు అభినందించిన ఎస్ఐ



**రామన్నపేట ప్రతినిధి -,ప్రజా స్వేచ్ఛ**

ఇండోర్ స్టేడియంలో 2025 - 2026 ఉమ్మడి నల్లగొండ జిల్లా 69 వ ఎస్ జీ ఎఫ్ తైక్వాండో బాల బాలికల సెలక్షన్స్ శనివారం నల్లగొండ కేంద్రం లో నిర్వహించారు రామన్నపేట మండలానికి చెందిన యండి ఉమర్ అండర్ 14 బాలుర విభాగంలో బ్రంజ్ మెడల్ మరియు మినుముల అభినయ్ అండర్ 17 బాలుర విభాగంలో బ్రాంజ్ మెడల్ సాధించారు వీరికి స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ డి నాగరాజు మెడల్స్ అందజేసి అభినందిచారు.జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ప్రోత్సహించారు ఈ కార్యక్రమంలో కోచ్ పనింద్ర కుమార్ లు తదితరులు పాల్గొన్నారు

# గ్రూప్1 లో ఎంపిక అయిన పిన్నమనేని తాన్యా కు అభినందనల వెల్లువ



**-,ప్రజా స్వేచ్ఛ శేరి లింగంపల్లి ప్రతినిధి**

మియాపూర్ డివిజన్ పరిధిలోని ఎస్.ఆర్ .ఎస్టేట్స్ వాస్తవ్యులు పిన్నమనేని శ్రీనివాసరావు జ్యోతి ల పెద్ద కుమార్తె పిన్నమనేని తాన్యా కు తెలంగాణ రాష్ట్ర గ్రూప్ వన్ ఆఫీసర్ గా ఎంపిక అయ్యారు. ఆదివారం రోజు తాన్యా కి ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి. ఎస్. ఆర్. కె. ప్రసాద్ , మిత్రబృందం తరుపున ఎం.ఆర్. కె.చౌదరి, భాషా, దొప్పలపూడి వినోద్ చౌదరి,శ్రీను,సింహాచలం, రాజేష్,శ్రీకాంత్,చిన్న, బాలు,తదితరులు పాల్గొని హృదయ పూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేసి , శాలువాతో సత్కరించారు .చిన్నవయస్సులో గ్రూప్ 1కు ఎంపిక అయి ప్రజలకు సేవ చేసే అవకాశం కలగడం అదృష్టం అని. రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నతమైన పదవులు చేపట్టి ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించు కోవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. అలాగే ఆమె తల్లి దండ్రులు ఇచ్చిన ప్రోత్సాహంను ఈ సందర్భంగా అభినందించారు.

# రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆధ్వర్యంలో ఘనంగా విజయ దశమి ఉత్సవం



**శేరిలింగంపల్లి ప్రతినిధి-,ప్రజా స్వేచ్ఛ**

సమాజ నిర్మాణంలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ కీలక పాత్ర పోషిస్తుంది సౌభాగ్య నంద నాద ప్రసాద్ రావు గురుస్వామి అన్నారు. ఇందులో పాలు పంచు కుంటున్న స్వయం సేవకులకు అభినందనలు తెలిపారు. మియాపూర్ దీప్తి శ్రీనగర్ అయ్యప్ప స్వామి ఆలయం, పి జె అర్ ఎంక్లేవ్ రోడ్ లో ఏర్పాటుచేసిన విజయదశమి ఉత్సవంలో సౌభాగ్య నందనాద ప్రసాద్ రావు గురుస్వామి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఆదివారం ఉదయం ఆత్మీయ వాతావరణం లో జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో స్వయం సేవక్ సంఘ్ సేవకులు పాల్గొన్నారు సంఘ్ కార్య శతాబ్ది ఉత్సవాలలో భాగంగా దీనిని ఏర్పాటు చేశారు పూర్తి గనవేష్( యూని ఫామ్ ) తో వచ్చిన స్వయం సేవకులతో ప్రాంగణం కలకలలాడింది ప్రజల ఐక్యత కోసం,దేశం కోసం, భరతభూమి కోసం, హిందూ ధర్మం కోసం, కుల వర్ణాలను,ఏకం చేసి ఈ దేశ ప్రజలను ఒకే గొడుగు కిందికి తీసుకువచ్చిన ఏకైక సంస్థ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ 1925లో స్థాపించబడిన ఈ సంస్థ 100వ విజయదశమి ఉత్సవాలలో భాగంగా దీప్తి శ్రీనగర్ వాసులు మాతృమూర్తులు, కుటుంబ సభ్యులతో సహా తరలివచ్చారు. విజయదశమి స్ఫూర్తిని దీప్తి శ్రీనగర్ వాసులు కుటుంబంతో సహా పాలుపంచుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్త గా ఆర్ఎస్ఎస్ కూకట్ పల్లి జిల్లా కార్యవాహ అల్లాడి శ్రీనివాస్ విచ్చేశారు 1925లో మొదలైన రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ 100 సంవత్సరా లుగాసమాజ నిర్మాణంలో పాలు పంచుకున్నది అని సోదాహరణంగా వివరించారు పంచ పరివర్తన ద్వారా సమాజంలో గొప్ప మార్పులు తీసుకుని రావచ్చని ఆయన సూచించారు.

# అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్న మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

## ఎంపి ముజీబ్ భాయ్ సహకారంతో ఆదర్శ్ యూత్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం





**ఘట్కేసర్ ప్రతినిధి -ప్రజా స్వేచ్ఛ**

ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో మేడ్చల్ జిల్లా పోచారం మున్సిపాలిటీ రాజీవ్ గృహ కల్ప లో ఏర్పాటుచేసిన దుర్గామాత మండపం వద్ద దేవీ నవరాత్రుల్లో భాగంగా ఆదివారం రోజు మధ్యాహ్నం అన్నదాత ఎంపి ముజీబ్ బాయ్ సహకారంతో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి స్థానిక ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ఏడవ రోజు మహా చండి రూపంలో ఉన్న దుర్గామాతకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి తదుపరి అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో చేపట్టిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో కాలనీవాసులు పెద్ద ఎత్తున పాలుపంచుకుని అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించారు ఈ పూజా కార్యక్రమంలో పోచారం మున్సిపాలిటీ వైస్ చైర్మన్ రెడ్యానాయక్ మాజీ కౌన్సిలర్ మెట్టు బాల్ రెడ్డి పోచారం మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్ పార్టీ సీనియర్ నాయకులు బద్దం



జగన్మోహన్ రెడ్డి సామల సందీప్ రెడ్డి పోచారం మాజీ వార్డు సభ్యురాలు పయ్యావుల లక్ష్మీ జానకిరాములు ఆర్ జి కె సొసైటీ మాజీ అధ్యక్షులు గోకార ఆంజనేయులు గౌడ్ పోచారం మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ యూత్ వింగ్ అధ్యక్షులు అధ్యక్షులు కొమ్ము ప్రశాంత్ లతోపాటు ఆదర్శ్ యూత్ అధ్యక్షులు శివ చౌదరి కమిటీ సభ్యులు వరికుప్పల బాబురావు బోధస్ సురేషు నాగరాజుగౌడ్ శివకుమార్ నాయక్ శ్రీను యాదవ్ ఆర్య రాజు శ్రీధర్ రెడ్డి హేండిగా మధు యాది ముదిరాజ్ సతీష్ మధు జలంధర్ దుర్గా పటేల్ కిరణ్ రెడ్డి అజయ్ జాదవ్ సాయి చందు వినయ్ నవీన్ అమీర్ శివ గౌడ్ శ్రావణ్ పయ్యావుల సతీష్ తిరుమలేష్ బ్లెస్సిలరీ ప్రసాద్ రాహుల్ రమ్మీ సాంబ సోను వినయ్ వర్మ వంశీ తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్ట్ గోపాల్ చారిని సన్మానించిన ఎమ్మెల్యే తుడి మేగారెడ్డి

**ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో.**



**వనపర్తి జిల్లా ప్రతినిది.-,ప్రజా స్వేచ్ఛ**

**వనపర్తి:** పెద్దమందడి మండల ఆంధ్రప్రభ దినపత్రికకు సీనియర్ జర్నలిస్ట్ గా కొనసాగుతున్న సూరంపల్లి గోపాల్ చారికి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి శాలువా కప్పి ఘన సన్మానం చేశారు. టియుడబ్ల్యూజే (ఐజేయు) యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులుగా ఇటీవల ఎన్నికైన ఆయనకు శనివారం రాత్రి వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలుసుకోవడం జరిగింది.ఒకే పత్రికలో 30 ఏళ్లుగా కొనసాగుతూ ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా, ప్రజా సమస్యలపై గళం విప్పుతున్న గోపాల్ చారి సేవలు అభినందనీయమని కొనియాడారు.

# పురపాలక శాఖ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా



**సంగారెడ్డి ప్రతినిధి -,ప్రజా స్వేచ్ఛ**

తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను శనివారం సంగారెడ్డి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ఆవరణలో సంగారెడ్డి మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు మహిళలు సంప్రదాయబద్ధంగా పూలతో బతుకమ్మలను పేర్చి నృత్యాలు చేస్తూ ఆనందంగా వేడుకల్లో పాల్గొన్నారు. బతుకమ్మ వేడుకలు తెలంగాణ ఆత్మను ప్రతిబింబిస్తూ సమాజంలో ఐక్యత, స్నేహభావం పెంపొందించే వేదికగా నిలుస్తాయని మహిళా ఉద్యోగులు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి,మహిళా ఉద్యోగులు, అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని బతుకమ్మ పాటలతో సంబరాలను జరుపుకున్నారు.

# వృత్తి ధర్మం తోపాటు సామజిక సేవా స్పృహ కలిగి ఉండాలి





**ఘట్‌కేసర్,-,ప్రజా స్వేచ్ఛ**
వృత్తి ధర్మం తోపాటు సామజిక సేవా స్పృహ తో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఘట్ కేసర్ ప్రెస్ క్లబ్ సభ్యులు అభినందనీయులని టీయుడబ్ల్యూజే మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దొంతి వెంకట్ రాంరెడ్డి తెలిపారు. ఘట్ కేసర్ మండల ప్రెస్ క్లబ్ విలేకరుల విజ్ఞప్తి మేరకు ఆదివారం ప్రెస్‌క్లబ్‌లో సన్‌రైజ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.20 వేల విలువగల చెక్కును టీయుడబ్ల్యూజే మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దొంతి వెంకట్‌రాంరెడ్డి చేతుల మీదుగా అందజేశారు. భర్తను కోల్పోయి ఏ ఆధారం లేకుండా తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న దాసరి శివమ్మకు ఆర్థిక సాయం అందించి సన్‌రైజ్ చారిటబుల్ ట్రస్ట్ ఆదర్శప్రాయంగా నిలిచిందనన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేదల కోసం అండగా నిలుస్తున్న సన్‌రైజ్ ట్రస్ట్ సభ్యులు అభినందనీయులని ఆయన ప్రశంసించారు. నిత్యం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెలికి తీసి పరిష్కారం అయ్యేలా కృషి చేస్తూనే, సామాజిక స్పృహతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ప్రెస్‌క్లబ్ సభ్యులను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షుడు సుందర్‌రావు, కార్యదర్శి శ్రీకాంత్, సభ్యులు వీరారెడ్డి, దేవేందర్, రామయ్య, అయిలయ్య, బంగారు బాబు, జర్నలిస్ట్ యూనియన్ జిల్లా సంయుక్త కార్యదర్శి గోవింద్‌రాజ్, ఉప్పల్ నియోజకవర్గ అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు నర్సింహ్మా, జిల్లా కార్యవర్గ సభ్యుడు సత్యనారాయణ, సభ్యులు కేతం రమేష్, భూపాల్, నామాల శ్రీనివాస్, గుర్రం రమేష్, లంబ రాజు, నర్సింగరావు, సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు


# దైవ భక్తి తో పాటు ప్రతీ ఒక్కరికి దేశ భక్తి కలిగి ఉండాలి





**మెట్ పల్లి -,ప్రజా స్వేచ్ఛ**
రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ ఆజాద్ బస్తి యొక్క ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు మరియు దసరా ఉత్సవాన్ని స్వయం సేవకులు ఆదివారం ఎమ్మెస్సార్ గార్డెన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య వక్త గంటా తిరుమలజీ మాట్లాడుతూ సమాజంలో దైవభక్తితో పాటు దేశభక్తిని ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలన్నారు. ఆర్ఎస్ఎస్ 1925 వ సంవత్సరంలో విజయదశమి నాడు డాక్టర్ హెడ్గేవార్ ప్రారంభించారని ఈ 100 సం.లు గా దేశ భక్తులుగా అనేక మంది యువతను RSS తయారు చేస్తుంది అని అన్నారు. ఈ 100 స.కాలంలో అయోధ్య లాంటి గొప్ప ఉద్యమాన్ని నిర్వహించి రామ మందిరాన్ని నిర్మించామని తెలిపారు. అలాగే ఏడు కొండలను రెండు కొండలు గా అప్పటి ప్రభుత్వం చేసినప్పుడు పెద్ద ఎత్తున స్వయం సేవకులు ఉద్యమం చేసి తిరిగి ఏడుకొండలుగా జీవో వచ్చేటట్లు పోరాటం చేశారు. అన్నప్పుడు ప్రజలలో రామ సేతు ఉద్యమంలో కూడా సంఘ్ విశేష కృషి చేసింది. ఈ 100 సం.కాలంలో సందర్భంగా సంఘ్ పంచ పరివర్తన అనే కార్యక్రమాన్ని చేపట్టింది. నీ కుటుంబాన్ని కాపాడుకోవాలిసమాజంలో అందరినీ సమదృష్టితో చూడాలి. కుల బేధాలు లేకుండా చూడాలి. సమత, మమత, ఏకత మనలో ఉండాలి. నీ చుట్టూ ఉన్న ప్రకృతి నీ, పర్యావరణాన్ని కాపాడుకోవాలి కులాల వారీగా విడదీయాలని సమాజములో కొందరు చూస్తున్నారు. అలాంటి దుష్ట శక్తుల నుండి మనల్ని మనం కాపాడుకోవాలి అన్నారు. స్వదేశీ వస్తువులను సాధ్యమంతా వరకు మన వస్తువులనే మనం వాడాలి. అని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్మూర్ పోచయ్య, తోపారపు నాగయ్య, మానాల రాజారం, సొప్పరి శ్రీనివాస్, రమాకాంత్, భరత్, వంగరి మధుసూదన్ తోపారపు రాజేందర్, పూదరి నరేందర్ గౌడ్, తోకల సత్యనారాయణ, ద్విజేంద్రనాథ్, బత్తుల జగదీశ్వర్ గౌడ్, కోయల్కర్ రాజ్ కుమార్ తదితర స్వయం సేవకులు పాల్గొన్నారు.

## కూకట్‌పల్లిలో అమ్మవారి విగ్రహాన్ని దర్శించుకున్న బండి రమేశ్



**కూకట్‌పల్లి -,ప్రజా స్వేచ్ఛ**
కూకట్‌పల్లి బాలాజీనగర్‌లో కృష్ణ రాజ్‌పుత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కనకదుర్గమ్మ అమ్మవారి విగ్రహాన్ని టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేశ్ సందర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బండి రమేశ్ మాట్లాడుతూఅమ్మదయ ఉంటే అన్నీ ఉన్నట్లే అని పేర్కొన్నారు.

## లక్ష్మి నరసింహస్వామి దేవాలయం ఆధ్వర్యంలో అమ్మవారికి బోనాలు




**మెట్ పల్లి -,ప్రజా స్వేచ్ఛ**
మెట్ పల్లి పట్టణం బోయవాడలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం దుర్గ దేవి కమిటీ 34వ.వార్షికోత్సవం పురస్కరించుకోని గంగపుత్ర సంఘం వారి ఆధ్వర్యంలో అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఇట్టి కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు అమ్మవారి బోనాలతో పోచమ్మ తల్లి భూదేవి అమ్మవార్లకు ప్రత్యేక పూజలతో ఘనంగా బోనాల పండుగ నిర్వహించారు. ఈ కార్యక్రమంలోని సంఘ సభ్యులు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి ప్రతీకగా అమీన్పూర్ మున్సిపాలిటీ

-పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

-మూడు కోట్ల 20 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన




**,ప్రజా స్వేచ్ఛ పటాన్ చేరు ప్రతినిధి**
అమీన్పూర్ మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధికి ప్రతీకగా తీర్చిదిద్దుతున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని బంధం కొమ్ము, ట్రైలర్స్ కాలనీ, వందనపురి కాలనీ, మల్లికార్జున హిల్స్, సృజన లక్ష్మీ నగర్ కాలనీలలో మూడు కోట్ల 20 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్లు,. యూజీడి పనులకు ఆదివారం స్థానిక నాయకులతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శరవేగంగా విస్తరిస్తున్న అమీన్పూర్ మున్సిపల్ పరిధిలో అభివృద్ధి పనులకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు దశాబ్దాల కాలంగా ప్రజలను ఇబ్బందులకు గురిచేసిన తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపెట్టామని తెలిపారు మున్సిపల్ పరిధిలో ఐదు రిజర్వాయర్లు నిర్మించి ప్రతి ఇంటికి స్వచ్ఛ జలాలు అందిస్తున్నట్లు తెలిపారు.. రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్, మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి, మాజీ కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హనుమాన్ నగర్ లో ఘనంగా అమ్మవారికి సమర్పించిన బోనాలు



**మెట్ పల్లి -,ప్రజా స్వేచ్ఛ**
మెట్ పల్లి పట్టణంలోని హెచ్. ఎన్. డి. ఎస్ ఆధ్వర్యంలో వెల్లుల్ల రోడ్ దగ్గర అభయ హస్త హనుమాన్ గుడి దగ్గర మైదాన్ వద్ద దుర్గా శరన్నవ రాత్రి ఉత్సవంలో భాగంగా ప్రతి రోజు అభిషేకం అర్చన అష్టోత్తరపూజలు మంగళ హరతులు జరుగుతున్నాయి. ఈ రోజు అమ్మవారికి హనుమాన్ నగర్ కాలనీ మాతలు మంగళ హరతులతో బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ నగర్ డెవలప్ మెంట్ అభివృద్ధి కమిటీ సభ్యులు కాలనీ వాసులు కుటుంబం సమేతంగా పాల్గొన్నారు.

## ఎల్లలు దాటిన బతుకమ్మ పండుగ

### సామాజికవేత్త రవీందర్ ముదిరాజ్.




**కుత్బుల్లాపూర్ ప్రతినిధి -,ప్రజా స్వేచ్ఛ**
తెలంగాణ మహిళలకు అతి పెద్ద పండుగ అయిన బతుకమ్మ పండుగ సంప్రదాయం రాష్ట్రంలోనే కాకుండా ఎల్లలు దాటడం ఎంతో గర్వంగా ఉందని పర్యావరణ పరిరక్షకుడు, సామాజికవేత్త రవీందర్ ముదిరాజ్ అన్నారు. అమెరికాలో ని ఆర్కన్ స్టేట్ లిటిల్ రాక్ లో యుడే స్థానిక తెలంగాణ సంఘం ఆధ్వర్యంలో జరిగిన బతకమ్మ కార్యక్రమంలో రవీందర్ ముదిరాజ్ కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సప్త సముద్రాలు దాటి ఇక్కడికి వచ్చి బతుకమ్మ ఆటపాట చూస్తుంటే సొంత ఊరిలోనే ఉన్నట్టు అనిపించిందన్నారు. మహిళలు సంప్రదాయా దుస్తులు ధరించి రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి, భక్తిశ్రద్ధలతో ఆడుతుంటే తెలంగాణ పల్లెటూరి వాతావరణం ఉట్టిపడేలా ఉందన్నారు. ఈ సందర్భంగా బతుకమ్మ పండుగ యొక్క ప్రాముఖ్యత అక్కడీ వారికి తెలిపినట్లు పేర్కొన్నారు. అనంతరం సపంతి భోజనాలు చేసి సందడి చేశారు.

## ఎల్లమ్మబండలో దుర్గామాతను దర్శించికున్న యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్




**కూకట్ పల్లి,-,ప్రజా స్వేచ్ఛ**
దసరా శరన్నవరాత్రుల సందర్భంగా 124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ ఎన్టీఆర్ నగర్ కాలనీ లోని శ్రీ సంత్ రవిదాస్ మందిర్‌లో ఏర్పాటుచేసినదుర్గామాత మండపాన్ని దొడ్ల రామకృష్ణ గౌడ్ సందర్శించి, ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. మోచి సంగం సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్న సమారాధన కార్యక్రమాన్ని యువనేత చేతులమీదుగా ప్రారంభించి భక్తులకు అన్న ప్రసాదాలు అందించడం జరిగింది. కార్యక్రమంలో మల్లేష్, గుడ్ల శ్రీనివాస్, ప్రకాష్, నారాయణ, శంకర్, వెంకట్, రాందాస్, రవిదాస్ మందిర్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## గ్రూప్-1 సివిల్ డీఎస్పీగా ఎంపికైన వెంకట్ దీప్‌ను అభినందించిన కాట సుధా శ్రీనివాస్ గౌడ్



**పటాన్ చేరు ప్రతినిధి -,ప్రజా స్వేచ్ఛ**
గ్రూప్-1 పరీక్షల్లో 141వ ర్యాంక్ సాధించి సివిల్ డీఎస్పీగా నియామక పత్రం అందుకున్న వెంకట్ దీప్‌ను బీరంగూడ లోని అతని నివాసంలో సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, అమీన్‌పూర్ 15వ మాజీవార్డ్ కౌన్సిలర్ కాట సుధా శ్రీనివాస్ గౌడ్ స్వయంగా వెళ్లి సన్మానించి అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా సుధా మాట్లాడుతూ మన ప్రాంతం నుంచి ప్రతిభావంతులైన యువకులు గ్రూప్-1 వంటి అత్యున్నత పోటీ పరీక్షల్లో విజయం సాధించడం గర్వకారణం. వెంకట్ దీప్ విజయంతో యువతలో మరింత స్ఫూర్తి, ఉత్తేజం కలుగుతుంది అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానికులు పాల్గొని వెంకట్ దీప్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

# బిజినెస్

# స్థిరంగా బంగారం ధరలు.. బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయంటే..

బంగారం ధర రోజూ పెరుగుతూ సరికొత్త రికార్డులను నమోదు చేస్తోంది. భౌగోళిక రాజకీయ అనిశ్చితుల నేపథ్యంలో పెట్టుబడిదారులు సురక్షిత ఆస్తుల వైపు మొగ్గు చూపుతుండడంతో బంగారానికి డిమాండ్ పెరుగుతోంది . డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి క్షీణిస్తుండడం కూడా బంగారం పెరుగుదలకు కారణంగా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో ఈ రోజు (సెప్టెంబర్ 28న) 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర 1, 15, 480కి చేరింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. రూ. 1, 05, 850కి చేరింది ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి రేటు 10 గ్రాములకు రూ. 1, 15, 630కి చేరుకోగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర 10 గ్రాములకు రూ. 1, 06, 000కి చేరుకుంది. ఇక హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1, 15, 480కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 1, 05, 850కి చేరింది వెండి ధరలు నిన్నటితో పోల్చుకుంటే స్థిరంగా కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో దేశంలోని ప్రధాన నగరాల్లో ఉన్న బంగారం, వెండి రేట్లను ఇప్పుడు తెలుసుకుందాం (




దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం రేట్లు (10 గ్రాములకు) (24 క్యారెట్, 22 క్యారెట్)
హైదరాబాద్‌లో రూ. 1, 15, 480, రూ. 1, 05, 850
విజయవాడలో రూ. 1, 15, 480, రూ. 1, 05, 850
ఢిల్లీలో రూ. 1, 15, 630, రూ. 1, 06, 000
ముంబైలో రూ. 1, 15, 480, రూ. 1, 05, 850
వడోదరలో రూ. 1, 15, 530, రూ. 1, 05, 900
కోల్‌కతాలో రూ. 1, 15, 480, రూ. 1, 05, 850
చెన్నైలో రూ. 1, 15, 480, రూ. 1, 05, 850
బెంగళూరులో రూ. 1, 15, 480, రూ. 1, 05, 850
కేరళలో రూ. 1, 15, 480, రూ. 1, 05, 850
పుణెలో రూ. 1, 15, 480, రూ. 1, 05, 850

ప్రధాన నగరాల్లో వెండి ధరలు (కేజీకి)
హైదరాబాద్‌లో రూ. 1, 59, 000
విజయవాడలో రూ. 1, 59, 000
ఢిల్లీలో రూ. 1, 49, 000
చెన్నైలో రూ. 1, 59, 000
కోల్‌కతాలో రూ. 1, 49, 000
కేరళలో రూ. 1, 59, 000
ముంబైలో రూ. 1, 49, 000
బెంగళూరులో రూ. 1, 49, 000
వడోదరలో రూ. 1, 49, 000
అహ్మదాబాద్‌లో రూ. 1, 49, 000

## పేమెంట్ చేస్తే గోల్డ్ కాయిన్స్! స్కీమ్ అదిరిందిగా! మీరు ట్రై చేయండి!




పండుగ సీజన్ లో కంపెనీలు కొత్తకొత్త ఆఫర్లు ప్రకటిస్తుంటాయి. ఇందులో భాగంగానే డిజిటల్ పేమెంట్స్ యాప్ పేటీయం ఒక అదిరిపోయే ఆఫర్ ప్రకటించింది. అదే గోల్డ్ రివార్డ్స్ స్కీమ్. పేటీయం నుంచి డిజిటల్ పేమెంట్స్, కార్డు పేమెంట్స్.. ఇలా ఎలాంటి ట్రాన్సాక్షన్ చేసినా.. వారు గోల్డ్ కాయిన్ రివార్డ్స్ పొందేలా ఓ కొత్త ఆఫర్ ను తీసుకొచ్చింది. ఇదెలా ఉంటుందంటే..

**గోల్డ్ రివార్డ్స్..**

పేటియం యూజర్లు.. పేటియం ద్వారా చేసే ప్రతీ ఆన్ లైన్ ట్రాన్సాక్షన్ పై డిజిటల్ గోల్డ్ కాయిన్స్ పేరిట రివార్డ్స్ పొందొచ్చు. వీటిని తర్వాత బంగారంపై పెట్టుబడిగా మార్చుకోవచ్చు. సాధారణంగా రివార్డ్స్ అనేవి క్యాష్‌బ్యాక్ లేదా కూపన్స్ రూపంలో ఉంటాయి. అయితే పేటియం దీనికి భిన్నంగా గోల్డ్ కాయిన్ రివార్డ్స్ ను తీసుకొచ్చింది. ప్రతి 100 గోల్డ్ కాయిన్స్ కు.. ఒక రూపాయి విలువైన 24 క్యారెట్ డిజిటల్ గోల్డ్ ను సొంతం చేసుకునేలా ఈ స్కీమ్ ను రూపొందించింది.

**ప్రతీ ట్రాన్సాక్షన్‌పై..**

పేటియం యూజర్లు పేటియం యాప్ వాడి యూపీఐ పేమెంట్ చేసినా.. ఆన్‌లైన్ షాపింగ్ పేమెంట్ కు పేటియం వాడినా.. అలాగే క్యాష్ ట్రాన్స్‌ఫర్, రీఛార్జ్, బిల్ పేమెంట్స్, డెబిట్ కార్డ్స్, క్రెడిట్ కార్డ్స్, నెట్ బ్యాంకింగ్.. ఇలా అన్నింటిపై ట్రాన్సాక్షన్ విలువలో ఒక శాతం.. బంగారు నాణెంగా మారుతుంది. అలా 100 బంగారు నాణేల్ని సంపాదిస్తే.. అది ఒక రూపాయికి విలువైన 24 క్యారెట్ ప్యూర్ పేటీఎం డిజిటల్ గోల్డ్ కు సమానం అవుతుంది. అయితే ఇది చాలా తక్కువ మొత్తమే అయినా.. మీరు పొందే క్యాష్ బ్యాక్ మీకు నేరుగా కాకుండా పెట్టుబడిగా మారుతుంది. ఇదే ఈ స్కీమ్ లో ఉన్న ప్రత్యేకత.

## అతిపెద్ద డిస్కౌంట్.. టాటా కార్లపై రూ. 2 లక్షల వరకు తగ్గింపు!

దేశంలో కొత్త GST 2.0 రేట్లను ప్రవేశపెట్టడంతో ఆటోమొబైల్ మార్కెట్ పునరుజ్జీవనాన్ని చూసింది. GST రేట్లు, పండుగ సీజన్ ఆఫర్ల తగ్గింపులో భాగంగా టాటా మోటార్స్ తన మొత్తం కార్ల శ్రేణిపై ఆకర్షణీయమైన ఆఫర్లను ప్రకటించింది. మోడళ్లను బట్టి వినియోగదారులు రూ. 2 లక్షల వరకు ప్రయోజనాలను పొందవచ్చు. ఈ ఆఫర్ సెప్టెంబర్ 30, 2025 వరకు మాత్రమే అందుబాటులో ఉంటుంది. సెప్టెంబర్ 22 నుండి జీఎస్టీ రేట్లలో మార్పు అమలులోకి రావడంతో, దేశంలోని ఆటో డీలర్‌షిప్‌లు మరింత రద్దీగా మారాయి. ఆన్‌లైన్ బుకింగ్‌లలో కూడా పెద్ద పెరుగుదల కనిపించింది. చిన్న కార్లు అతిపెద్ద ధర తగ్గింపులను చూశాయి. ఇది చిన్న, మధ్యస్థ కార్ల విభాగాలలో వినియోగదారుల ఆసక్తిని గణనీయంగా పెంచింది. టాటా బెస్ట్ సెల్లింగ్ SUV అయిన నెక్సాన్ ఈ ప్రయోజనాలను ఎక్కువగా పొందుతుంది. జీఎస్టీ మినహాయింపు, పండుగ




డిస్కౌంట్లను జోడించిన తర్వాత నెక్సాన్ ధర రూ. 1.55 లక్షల వరకు తగ్గించింది. దీనికి అదనంగా కంపెనీ రూ. 45,000 పండుగ ప్రయోజనాలను కూడా అందిస్తోంది. అందుకే ఈ నెలలో నెక్సాన్ కొనుగోలు చేసే వారు మొత్తం రూ. 2 లక్షల వరకు ఆదా చేయవచ్చు.

# స్పోర్ట్స్

## లిటన్ దాస్‌కు విశ్రాంతి.. బంగ్లాదేశ్ టీ20 స్క్వాడ్‌లో సౌమ్యా సర్కార్..!

పదిహేడ్ సీజన్ ఆసియా కప్‌లో ఫైనల్ ఆడే అవకాశాన్ని చేజార్చుకున్న బంగ్లాదేశ్ మరో సిరీస్‌కు రెడీ అవుతోంది. సూపర్ 4 చివరి పోరులో చేజేతులా ఓడిన బంగ్లా పొట్టి సిరీస్‌లో అఫ్గనిస్థాన్ తో తలపడుంది. అయితే.. ఈ సిరీస్‌కు కెప్టెన్ లిటన్ దాస్ దూరమయ్యాడు. గాయం నుంచి కోలుకోని కారణంగా జకీర్ అలీ సారథిగా ఎంపికయ్యాడు. ఆదివారం 15 మందితో కూడిన బృందాన్ని ఎంపిక చేశారు సెలెక్టర్లు. ఆసియా కప్ స్క్వాడ్‌తోనే బంగ్లాదేశ్ అఫ్గనిస్థాన్‌తో మూడు మ్యాచ్‌ల పొట్టి సిరీస్ ఆడనుంది. మెగా టోర్నీలో శ్రీలంక, అఫ్గనిస్థాన్‌ను ఓడించడంతో అదే బృందాన్ని కొనసాగించాలని సెలెక్టర్లు భావించారు. అయితే.. సారథి లిటన్ దాస్ కోలుకోనందున అతడి స్థానంలో అనుభవజ్ఞుడైన సౌమ్యా సర్కార్‌ను తీసుకున్నారు సెలెక్టర్లు. అక్టోబర్ 2 షార్జా వేదికగా బంగ్లా, కాబూలీ టీమ్ మధ్య తొలి మ్యాచ్ జరుగనుంది. అక్టోబర్ 3న రెండో టీ20, అక్టోబర్ 5వ తేదీన మూడో 20 నిర్వహించనున్నారు. గాయం కారణంగా లిటన్ దాస్ ఆసియా కప్ చివరి రెండు మ్యాచ్‌లకు





దూరమయ్యాడు. ఎంఆర్ఐ స్కాన్ తీయగా అతడి పొత్తికడుపు కండరాల్లో ఒకటి తీవ్రంగా దెబ్బతిన్నదని వైద్యులు గుర్తించారు. ప్రస్తుతం లిటన్ కోలుకునే దశలో ఉన్నాడు. బంగ్లాదేశ్ బోర్డు వైద్య బృందం అతడి ఆరోగ్యాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తోంది. సో.. అతడు అఫ్గనిస్థాన్‌తో సిరీస్‌కు దూరమయ్యాడు అని ఫిజియో బైదుల్ ఇస్లాం ఖాన్ వెల్లడించాడు.

**బంగ్లాదేశ్ స్క్వాడ్ :** జకీర్ అలీ(కెప్టెన్), తంజిద్ హసన్, పర్వేజ్ హొసేన్, సైఫ్ హసన్, తౌహిద్ హ్రిదయ్, షమీమ్ హొసేన్, సౌమ్యా సర్కార్, నురుల్ హసన్, రిషధ్ హొసేన్, మెహిదీ హసన్, నసుమ్ అహ్మద్, తస్కిన్ అహ్మద్, తంజిమ్ హసన్, ముస్తాఫిజుర్, షోరిఫుల్ ఇస్లాం, మొహమ్మద్ సైఫుద్దీన్.


## కామెంటరీ బాక్స్‌లోనూ మహిళలే.. మిథాలీ, అంజుమ్ చోప్రాకు ఛాన్స్

మహిళల వన్డే ప్రపంచ కప్ పోటీలకు కౌంట్‌డౌన్ మొదలైంది. మరో రెండు రోజుల్లో అహ్మదాబాద్ స్టేడియం వేదికగా మెగా టోర్నీ ప్రారంభం కానుంది. మహిళా సాధికారితను చాటేలా ఈ ప్రపంచకప్‌ను నిర్వహించాలని అంతర్జాతీయ క్రికెట్ మండలి భావిస్తోంది. అందుకే.. ఇప్పటికే పూర్తిగా మహిళా అంపైర్లు, రిఫరీలతో కూడిన బృందాన్ని ఎంపిక చేసింది. ఇప్పుడు కామెంటటేర్స్‌గానూ అతివలకే పెద్ద పీట వేసింది ఐసీసీ. భారత వెటరన్ మిథాలీ రాజ్‌తో పాటు పలువురు మాజీ క్రికెటర్లు తమదైన వ్యాఖ్యానంతో అభిమానులను అలరించనున్నారు. భారత్, శ్రీలంక ఆతిథ్యమిస్తున్న వరల్డ్ కప్ పోటీలతో మహిళా క్రికెట్‌లో కొత్త అధ్యాయం మొదలపెట్టింది ఐసీసీ. విజేతలకు ఇచ్చే ప్రైజ్‌మనీని భారీగా పెంచడమే కాకుండా పూర్తిగా మహిళా బృందంతో కూడిన



అంపైర్లు, రిఫరీలను ఎంపికచేసింది. ఇక కామెంటరీ బాక్స్‌లోనూ మహిళలకే అధిక ప్రాధాన్యం ఇచ్చింది. ఈసారి మెగా టోర్నీ మ్యాచ్‌ల సందర్భంగా మాజీ క్రికెటర్లు తమదైన విశ్లేషణతో సందడి చేయనున్నారు. ఇందులో టీమిండియా మాజీలు మిథాలీ రాజ్, సనా మిర్, అంజుమ్ చోప్రా లకు చోటు దక్కింది. వరల్డ్ కప్ విజేతలైన మెల్ జోన్స్, ఇషా గుహ, స్టాసీ అన్ కింగ్, జులియా ప్రైస్‌కూడా కామెంటరీ ప్యానెల్‌లో ఉన్నారు. స్వదేశంలో వరల్డ్ కప్ మ్యాచ్‌లను వీక్షించడం నిజంగా గొప్ప అనుభూతి. ప్రపంచ క్రికెట్లో ఇదొక వేడుక మాత్రమే కాదు భావితరం అమ్మాయిలకు స్ఫూర్తిగా నిలిచే టోర్నీ. మాజీ క్రికెటర్‌గా ప్రపంచ కప్‌లో భాగం కావడంచాలా సంతోషంగా ఉంది. కామెంటరీ బాక్స్ నుంచి ఆటకు సంబంధించిన అప్‌డేట్స్ పంచుకునేందుకు ఉత్సాహంగా ఎదురుచూస్తున్నా' అని మిథాలీ వెల్లడించింది. ప్రపంచ కప్ కామెంటేటర్స్ బృందంలోకి వరల్డ్ కప్ హీరోలను తీసుకుంది ఐసీసీ. వీళ్లలో దినేశ్ కార్తిక్, అరోన్ ఫించ్, కార్లోస్ బ్రాత్‌వైట్ వంటి పలువురు దిగ్గజ ఆటగాళ్లు ఉన్నారు. అలానే.. రెగ్యులర్ కామెంటేటర్లు కటే మార్టిన్, ఇయాన్ బిషప్, నాటాష ఫర్రంట్, రస్సెల్ అర్నాల్డ్.. నటాలీ జెర్మనోస్, అలాన్ విల్కిన్స్, కాస్ నాయుడు, రౌనక్ కపూర్, జతిన్ సప్రూలు సైతం తమ కామెంటరీతో ఫ్యాన్స్‌ను అలరించనున్నారు.

## టీ20ల్లో చరిత్ర సృష్టించిన నేపాల్.. వెస్టిండీస్‌పై ఘన విజయం



**షార్జా**

నేపాల్ క్రికెట్ జట్టు చరిత్ర సృష్టించింది. షార్జా వేదికగా జరిగిన టీ20 మ్యాచ్‌లో వెస్టిండీస్‌ను 19 పరుగుల తేడాతో మట్టికరిపించింది. దీంతో ఐసీసీలో టెస్టు హోదా కలిగిన ఓ జట్టుపై తొలిసారిగా విజయం సాధించింది రికార్డుల్లోకెక్కింది. 3 మ్యాచల టీ20 సిరీస్‌లో భాగంగా శనివారం ఇరు జట్టు తొలి మ్యాచ్‌లో తలపడ్డాయి. మొదట బ్యాటింగ్ చేసిన నేపాల్ 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 148 రన్స్ చేసింది. అనంతరం స్వల్ప లక్ష్యాన్ని ఛేదించేందుకు అష్టకష్టాలు పడిన విండీస్ జట్టు.. నేపాల్ బౌలర్లను ఎదుర్కోలేక 129 పరుగుల వద్ద చతికలబడింది. దీంతో 19 పరుగుల తేడాతో కరీబీయన్ జట్టుపై హిమాలయ దేశం విజయం సాధించింది. దీంతో మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో 1-0తో లీడ్‌లో నిలిచింది. నేపాల్ కెప్టెన్ రోహిత్ పౌడెల్ ఆల్‌రౌండ్‌తో షోతో అదరగొట్టాడు. 35 బాల్స్‌లో 38 పరుగులు చేసి టాప్ స్కోరర్‌గా నిలిచిన పౌడెల్.. 3 ఓవర్లు వేసి ఒక వికెట్ పడగొట్టాడు. చేజింగ్‌లో నేపాల్‌కు వెస్టిండీస్ ఏ దశలో పోటీ నివ్వలేకపోయింది. రెండో ఓవర్‌లోనే 5 రన్స్ వద్ద ఓపెనర్ కైల్ మేయర్స్ వికెట్ కోల్పోయిన విండీస్ జట్టు మళ్లీ కోలుకోలేకపోయింది. క్రమం తప్పకుండా వికెట్లు కోల్పోయి ప్రత్యర్థికి మ్యాచ్‌ను సమర్పించుకుంది. కాగా, ఈ విజయాన్ని ఇటీవల జెన్-జెడ్ ఆందోళనల్లో మరణించిన వారికి అంకితమిస్తున్నట్లు నేపాల్ కెప్టెన్ పౌడేల్ ప్రకటించాడు.



# ఉప్పెన బ్యూటీ ఏంటీ ఇలా మారిపోయింది.. కుర్రకారుకు చెమటపట్టిస్తోందిగా..

ఉప్పెన బ్యూటీ కృతి శెట్టి రోజు రోజుకు గ్లామర్ డోస్ పెంచుతూ అందరినీ ఆకట్టుకుంటుంది. కెరీర్ మొదట్లో చాలా పద్ధతిగా కనిపించిన ఈ మధ్య గ్లామర్ డోస్ పెంచి, హాట్ హాట్ లుక్స్‌తో కుర్రకారును మాయ చేస్తుంది. తాజాగా ఈ బ్యూటీ గ్రీన్ కలర్ ట్రెండీ డ్రెస్‌లో అదిరిపోయే లుక్‌లో ఫొటోలకు ఫోజులిచ్చింది. మరి మీరు కూడా ఆఫొటోస్ పై ఓ లుక్ వేయండి.అందాల చిన్నది కృతి శెట్టి గురించి ఎంత చెప్పినా తక్కువే. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. ఈ బ్యూటీ ఉప్పెన సినిమాతో తెలుగు చిత్ర పరిశ్రమకు పరిచయమై, మొదటి సినిమాతో అందరినీ మాయ చేసింది. ముఖ్యంగా తన గ్లామర్‌తో కట్టిపడేసి, యూత్ ఫేవరెట్ అయిపోయింది.ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇస్తూనే బ్లాక్ బస్టర్ తన ఖాతాలో వేసుకోవడంతో, స్టార్ హీరోయిన్‌గా టాలీవుడ్‌లో ఈ బ్యూటీ సత్తా చాటుతుంది అని అందరూ అనుకున్నారు. కానీ ఈ అమ్మడుకు మాత్రం మొదటి సినిమా తర్వాత లక్కు కలిసిరాలేదనే చెప్పాలి. ఎందుకంటే? ఉప్పెన తర్వాత ఈ అమ్మడుకు అనేక సినిమాల్లో ఛాన్స్‌లు వచ్చాయి. వరసగా వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకుంటూ, ప్రతి సినిమా చేసింది.కానీ, ఈ బ్యూటీ చేసిన సినిమాలన్నీ ఫ్లాఫ్ టాక్ అందుకోవడంతో, మెల్లి మెల్లిగా ఈ బ్యూటీ గ్రాఫ్ పడిపోయింది. దీంతో ఆఫర్స్ కూడా తగ్గాయి. ఇక తెలుగులో అవకాశాలు తగ్గడంతో ఈ చిన్నది కోలీవుడ్ చెక్కేసింది. అక్కడ పలు సినిమాలు చేస్తూ మంచి జోష్‌లో ఉంది.ఇక ఈ మధ్య ఈ చిన్నది సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండటమే కాకుండా, గ్లామర్ డోస్ పెంచి, తన అంద చందాలతో అందరినీ ఆకట్టుకుంటుంది. తాజాగా ఈ బ్యూటీ గ్రీన్ కలర్ ట్రెండీ డ్రెస్‌లో తన అంద చందాలతో అందరి మనసు దోచేసింది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. మరీ మీరు కూడా ఈ ఫొటోలపై లుక్ వేయండి.



# అందాలతో కేకపుట్టిస్తున్న బాలయ్య బ్యూటీ..

అందాల చిన్నది ప్రగ్యాజైస్వాల్ గురించి ఎంత చెప్పినా తక్కువే ఈ అమ్మడు తన అంద చందాలతో కుర్రకారు మనసు దోచేస్తుంది. చిత్ర పరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు ఈ చిన్నది ఎన్నో సినిమాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. అంతే కాకుండా బ్లాక్ బస్టర్ హిట్స్ అందుకుంటూ మంచి క్రేజ్ సొంతం చేసుకుంది.ప్రగ్యాజైస్వాల్ మిర్చీలాంటి కుర్రాడు సినిమాతో తెలుగు వెండితెరకు పరిచయమైంది. ఈ మూవీ అంతగా హిట్ అందుకోకపోయినప్పటికీ, ఈ అమ్మడుకు మాత్రం విపరీతమైన క్రేజ్ వచ్చింది. దీంతో వరసగా అవకాశాలు అందుకుంది ఈ చిన్నది.మిర్చీలాంటి కుర్రాడు సినిమా తర్వాత వరుణ్ తేజ సరసన కంచె సినిమాలో నటించి, ఈ మూవీతో మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. తన అందం, నటనతో అందరి మనసు దోచేసి, తన కంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకుంది. ఇక ఈ మూవీ తర్వాత అనేక ఆఫర్స్ చుట్టుముట్టాయి.దీంతో ఈ అమ్మడు ఈ మూవీ తర్వాత జయజానకి నాయక, గుంటోరోడు, నమో వెంకటేశ ఇలా చాలా సినిమాల్లో నటించింది. కానీ ప్రగ్యాజైస్వాల్ అఖండ సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. నందమూరి నటసింహం బాలకృష్ణ సరసన అఖండ సినిమాలో ఛాన్స్ కొట్టేసి ఈ మూవీతో ఫస్ట్ బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ అందుకుంది.ఈ మూవీ తర్వాత మరోసారి బాలయ్యతో జతకట్టి, డాకు మహారాజ్ మూవీతో మరో బ్లాక్ బస్టర్ అదుకుంది. అయితే రెండు బ్లాక్ బస్టర్ అందుకున్నప్పటికీ ఈ బ్యూటీకి ఆశించిన రేంజ్‌లో అవకాశాలు రావడం లేదనే చెప్పాలి. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ బ్యూటీ తాజాగా తన అంద చందాలతో అందరినీ ఆకట్టుకుంటుంది.

# కామెడీ చేయడం చాలా కష్టమైన పని

## కయాదు లోహర్

శ్రీవిష్ణు నటించిన అల్లూరి సినిమాతో తెలుగు ప్రేక్షకులకు హాయ్ చెప్పింది అస్సామీ సుందరి కయాదు లోహర్ . ఈ ఏడాది ప్రదీప్ రంగనాథన్ నటించిన డ్రాగన్ మూవీతో కోలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. ఈ ముద్దుగుమ్మ జాతిరత్నాలు డైరెక్టర్ అనుదీప్‌తో సినిమా చేస్తుందట. ఈ విషయాన్ని ఓ ఇంటర్వ్యూలో షేర్ చేసుకుంది. అంతేకాదు కామెడీ చేయడం ఎంత కష్టమో చెప్పింది కయాదు లోహర్.నేను అనుదీప్ డైరెక్షన్‌లో వస్తోన్న ఓ సినిమాలో నటిస్తున్నా. ఈ మూవీ పూర్తిగా కామెడీ బ్యాక్‌డ్రాప్‌లో సాగుతుంది. సినిమాలోని చాలా డైలాగ్స్ షూటింగ్ స్పాట్‌లో ఆలోచించి రాసినవే. ప్రతీ ఐదు నిమిషాలకోసారి వచ్చే సీన్ కొత్తగా చాలా ఎంటర్‌టైనింగ్‌గా ఉంటుందంటూ చెప్పుకొచ్చింది కయాదు లోహర్. కామెడీ చేయడం చాలా కష్టమైన పని. ఎందుకంటే నేను అనుదీప్ సార్‌తో ఓ సినిమా చేస్తున్నా. కామెడీ చాలా కష్టమని తెలుసుకున్నా. ఎందుకో నాకు తెలియదు కానీ దానికి భాష కూడా ముఖ్యమే. మీకు భాష తెలిసినప్పుడు దాని అర్థమేంటో.. ఆ సంస్కృతి ఏంటో మీకు తెలుస్తుంది. తద్వారా కామెడీ కూడా సహజంగానే వస్తుంది. సంస్కృతితోపాటు ప్రేక్షకుల నాడి తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంటుంది. నాకు నవ్వించే స్వభావం ఉందని నమ్ముతా. కానీ కామెడీ చేయాల్సి వస్తే మాత్రం అది చాలా కష్టమైన పని. అది షూటింగ్ చేసేటప్పుడు చాలా చాలా కష్టంగా ఉంటుంది. ప్రతీ పంచ్ సరిగ్గా వేయాలి.. ప్రతీ టేక్‌ను సరైన విధంగా వచ్చేలా చూసుకోవాలి. కామెడీ అనేది స్క్రిప్ట్‌పై ఆధారపడే కాకుండా స్పాట్‌లో ఆయన (అనుదీప్)చాలా డైలాగ్స్‌తో రాస్తుంటారు. నాకు ఒక డైలాగ్ ఉందంటే మళ్లీ ఐదు నిమిషాల తర్వాత మరో డైలాగ్ వస్తుంటుంది. ఈ సంభాషణలు, కామెడీ ప్రతీ సారి కొత్తగా మారుతూనే ఉంటాయి. ఒక నా భాష (అస్సామీ)లో కామెడీ చేస్తే అంత కష్టం కాదు. కానీ వేరే భాషలో చేయాలంటే చాలా కష్టం అంటూ చెప్పుకొచ్చింది కయాదు లోహర్. ఇప్పుడీ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతుండగా.. ఇంతకీ అనుదీప్ కయాదు లోహర్‌ను ఎలా చూపించబోతున్నాడన్నది సర్వత్రా ఆసక్తి నెలకొంది. కయాదు లోహర్ 2021లో ముగిల్‌పేట అనే కన్నడ మూవీతో ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత మలయాళంలో పాథోన్‌పథం నూట్టుండు సినిమాలో నటించిన ఈ బ్యూటీ అనంతరం శ్రీ విష్ణు సరసన 'అల్లూరి' చిత్రంతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. మరోవైపు మరాఠీలో కూడా నటించింది.







# ఫర్హాన్ అక్తర్ '120 బహదూర్' టీజర్ విడుదల

## చైనాతో పోరాడిన భారత సైనికుల కథ..

బాలీవుడ్ నటుడు ఫర్హాన్ అక్తర్ ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం '120 బహదూర్' (120 Bahadur ). 1962లో జరిగిన భారత్–చైనా యుద్ధం ఆధారంగా తెరకెక్కుతున్న ఈ మూవీని రజనీష్ (రాజీ ఫేమ్) దర్శకత్వం వహిస్తుండగా.. పరమ వీర చక్ర పురస్కార గ్రహీత మేజర్ సైతాన్ సింగ్ భాటి పాత్రలో ఫర్హాన్ అక్తర్ నటించబోతున్నాడు. రాశీఖన్నా కీలక పాత్రలో నటిస్తుంది. ఈ చిత్రం నవంబర్ 21, 2025న ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా తాజాగా సెకండ్ టీజర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. భాగ్ మిల్కా భాగ్ తర్వాత ఫర్హాన్ అక్తర్ మరోసారి బయోపిక్ చేస్తుండటంతో ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి.

# కాంతార: చాప్టర్ 1' నుంచి 'బ్రహ్మ కలశ' సాంగ్ విడుదల




దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కన్నడ చిత్రం 'కాంతార' కు ప్రీక్వెల్‌గా వస్తున్న 'కాంతార: చాప్టర్ 1' నుంచి విడుదలైన ఓ పాట ఇప్పుడు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఈ సినిమా మొదటి భాగంలో క్లైమాక్స్‌లో వచ్చే 'వరాహరూపం' పాట ఎంతటి ఆదరణ పొందిందో తెలిసిందే. అదే తరహాలో, ఈ ప్రీక్వెల్‌లో కూడా శక్తివంతమైన పాటను మేకర్స్ చేర్చారు. తాజాగా విడుదలైన ఈ పాట 'బ్రహ్మ కలశ' పేరుతో శివుడిని భక్తితో ఆరాధించే విధంగా, శక్తిమంతమైన సంగీతంతో ఉంది. ఈ పాట వింటుంటేనే మొదటి భాగంలోని 'వరాహరూపం' పాట ఇచ్చే అనుభూతిని గుర్తు చేస్తోందని అభిమానులు అంటున్నారు. ఈ పాటకు కృష్ణకాంత్ లిరిక్స్ అందించగా.. అజనీష్ లోక్‌నాథ్ సంగీతం అందించాడు. అబ్బి వి పాడాడు. రిషబ్ శెట్టి మార్క్ మేకింగ్‌తో, అజనీష్ లోక్‌నాథ్ సంగీతంతో ఈ పాట యూట్యూబ్‌లో ట్రెండింగ్‌లో ఉంది. రిషబ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ భారీ ప్రాజెక్ట్ దేశవ్యాప్తంగా అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. 'కాంతార: చాప్టర్ 1' సినిమా అక్టోబర్ 2న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.

Printed published and woned by Tarigolpula Lakshmi, mahender ,printers karshak Art Printers, Hyderabad and published by office 2-6-376, Jaipuri colony,Nogole village,Uppal mandal, district Ranga Reddy,Post GSI,500068-Telangana RNI NO.APTEL/2012/46853 . Email ID : Prajaswecha@gmail.com, website, www.Prajaswecha.com cell 9381910611, 79892 89492